# నాగేంద్రునికి ప్రత్యేక అలంకరణ





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 27 | నవంబర్ | 2024 | పేజీలు : 23






ఇచ్చిన హామీలన్నింటిని ఖచ్చితంగా

# అమలు చేస్తాం

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం ప్రత్యేక చొరవ

రానున్న రోజులలో మరో మూడు పథకాలను అమలు చేస్తాం

జనవరి నుండి సన్న బియ్యం పంపిణీ

కోట్లాది రూపాయలతో రోడ్లు భవన నిర్మాణ పనులు

మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తీరుతామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని జాతీయ రహదారి నుండి సిఆర్పిఎఫ్ బెటాలియన్ వరకు 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 50 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ మిగతా 2లో..

# మామునూర్‌కి మహర్దశ



తెలంగాణకు కొత్త ఎయిర్‌పోర్ట్‌లు వస్తున్నాయ్

కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి , ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, నవంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ని మంగళ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కొత్త విమాన శ్రాయాల ఏర్పాటుపై మంత్రి గారితో చర్చించారు. ముఖ్యంగా వరంగల్ మిగతా 2లో..

నిరుపేద బాలుడికి ఆరోగ్యశ్రీ లో

# చికిత్స అందిస్తాం

సూర్య కథనానికి స్పందన









# కేసీఆర్ అంటే తెలంగాణ కు దిక్సూచి

నవంబర్ 29 న తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మక రోజు

బీఆర్ఎస్ పార్టీ స్వరాష్ట్ర సాధన కోసం చేసిన

కృషిని మరోసారి ప్రపంచానికి తెలియచేసేలా కృషి చేద్దాం

6 లో

దీక్షా దివస్ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలో ఘనంగా నిర్వహిద్దాం : ఎమ్మెల్సీ వాణి దేవి

శాంతి భద్రతల విషయంలో

# నిర్లక్ష్యం వహిస్తే సహించను

ప్రజలతో స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తూ ఓపిక,

సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



# ఇచ్చిన హామీలన్నింటిని ఖచ్చితంగా అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి..

రోడ్లు, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇచ్చిన హామీలలో కొన్ని పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో రైతు బంధు, రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయల పింఛన్ పెంపు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం కొందరికి నచ్చడం లేదని, పేద మహిళలు ఆర్థికంగా నష్టపోకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ జనవరి మాసం నుండి సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ సైతం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ పథకంలో పంపిణీ చేశామని, రానున్న రోజులలో మరో 10 వేల కోట్ల రూపాయలు కేటాయించి రుణమాఫీ కానీ రైతులకు అందిస్తామని అన్నారు. మహిళా సంఘాల వారు ఆర్థికంగా ఎదగడానికి పలు రకాల వ్యాపారులు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఇటీవల కాలంలో 150 బస్సులను మహిళా సంఘాలకు కేటాయించడం జరిగిందని వివరించారు. గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగులకు 53 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, రానున్న రోజులలో ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకంలో కూలి పనులు చేస్తున్న కూలీలకు సంవత్సరానికి 12 వేలు అందిస్తామని, ప్రతి ఇంట్లో మహిళలు బాగుంటేనే ఇల్లు, గ్రామము, దేశము బాగుంటుందని అన్నారు. రానున్న రోజులలో ఇంచర్ల గ్రామంలో ఐదు కోట్ల రూపాయలతో జిల్లా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తామని, జిల్లా పర్యాటక ప్రాంతంగా పురోగతి చెందుతున్నదని దానికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మంత్రి తెలిపారు. భవన, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత తో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాజరైన అధికారులతో గ్రామ ప్రజలతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధి హామీ పథకం లో భాగంగా వంద రోజులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ శుభ్రంగా ఉంచిన గ్రామపంచాయతీ సిబ్బందిని మంత్రి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డిప్యూటి కామాండెంట్ ఎన్ పి రజిత, అసిస్టెంట్ కామాండెంట్ చామి నారాయణ, సుబేదార్ మేజర్ మని బాబు, ఎం పి డి ఓ రామకృష్ణ, ఎం పి ఓ రహీం, ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘ సభ్యులు, ఉపాధి హామీ లబ్ధిదారులు, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నాగేంద్రునికి ప్రత్యేక అలంకరణ

గీసుగొండ నవంబర్26 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలోనే ప్రసిద్ధమైన గీసుగొండ మండలం ఊకల్ హవేలీలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగేంద్ర స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. కార్తీకమాసం చివరి మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు.



## మామునూర్‌కి మహర్దశ

మొదటి పేజీ తరువాయి..

మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేసి విమాన రాకపోకలు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంత్రి ని కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతులు, భూ సేకరణ పూర్తి చేస్తే రెండు ఏళ్లలో విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రామ్మోహన్ నాయుడు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నాగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవలే వరంగల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, ఓఆర్ఆర్, విమానాశ్రయ ఏర్పాటుకు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దింతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### నిరుపేద బాలుడికి ఆరోగ్యశ్రీ లో చికిత్స అందిస్తాం

## సూర్య కథనానికి స్పందన

చిట్యాల, నవంబర్ 26 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన మాడుగుల వీరేంద్ర తల వెన్నెముక కడుపులో క్యాన్సర్ గడ్డలు వ్యాధి రావడంతో చికిత్స అందించి కాపాడాలని బాధిత కుటుంబ సభ్యులు విన్నపంతో సూర్య పత్రికలో వచ్చిన కథనానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులు స్పందించారు. మంగళవారం రాజీవ్ ఆరోగ్య శ్రీ జిల్లా మేనేజర్ విక్రమ్ టీం లీడర్ అనిల్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్ర గుర్రపు రాజమౌళి బాలుడి ఇంటికి వెళ్లి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తామని బాలుడి తల్లి మాడుగుల సంధ్యకు వివరించారు. బాలుడి పరిస్థితిని తెలుపుతు ఆరోగ్యశ్రీ రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తామని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రావిణ్య

భీమదేవరపల్లి నవంబర్ 26 మేజర్ న్యూస్ : మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి పరిధిలోని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి ధాన్యానికి సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులను, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుందని వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. 40కి పైగా మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, ఏడిఏ లక్ష్మీనారాయణ, ఏవో పద్మ, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

భూపాలపల్లి రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి పట్టణంలోని కాకతీయ కాలనీ లో సిపిఐ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నేరెళ్ల జోసెఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ హాజరై ప్రసంగించారు దేశం లో ఏ రాజకీయ పార్టీకి లేని చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. సిపిఐ పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఈ డిసెంబర్ కు 100వ సంవత్సరములు లో అడుగు పెడుతుందన్నారు. సిపిఐ 100వ సంవత్సర ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని ప్రవీణ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కాలని శాఖ కార్యదర్శి కన్నూరి మహేష్, మంచినీళ్ళ వైకుంఠం, రేణిగుంట్ల రాజ్ కుమార్, దుర్గం పుష్పలత, శనిగరపు సరిత, ఒంటేరు రాజేష్, ఉడుత ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి కూలీలను సన్మానించిన ఎమ్మెల్యే రేవూరి

### ఫారం పాండ్ పనులకు శంకుస్థాపన



గీసుగొండ నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ గ్రామ పరిధిలోని ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈజీఎస్ నిధులతో మంజూరైన ఫారం పాండ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పనులు పూర్తి చేసిన కూలీలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మాస్టర్ లో కొలతల ప్రకారం పని వివరాలను పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు.కూలి డబ్బులు సక్రమంగా బ్యాంకు ఖాతాలో పడుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డున్న ప్రతి కూలీ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో తహాసిల్దార్ ఎం.డి రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి,ఏపీ ఓ చంద్రకాంత్, కార్యదర్శి శ్రీధర్,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీమగాని సౌజన్య,గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు,నాయకులు కొండేటి కొమురా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్, హంస రామకృష్ణ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సునీత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం దాని ప్రాశస్త్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి అర్థం చేయించారు. రాజ్యాంగం రాసిన ప్రముఖులను గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. రంగవల్లులతో రాజ్యాంగం గురించి చిత్రించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించడానికి రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ మొదలైన మేధావులు ఎంతో శ్రమ పడ్డారని, భారతీయులందరికీ రాజ్యాంగము పవిత్ర గ్రంథం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాగి శశిధర్, సిహెచ్. మాధవి, ఎల్. మొగిలి, జి. సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జహేద్ పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**సన్న వరి ధాన్యాన్ని 500 బొనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది**

**రైతులకు బోనస్ ఇస్తే ప్రతి పక్షాలకు మింగుడు పడటం లేదు**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి నవంబర్ 26మేజర్ న్యూస్ సూర్య: మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని మంత్రి సీతక్క రైతులకు సూచించారు మంగళవారం ములుగు జిల్లా కేంద్రములో సహకార సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతు భగుంటేనే ఈ రాష్ట్రం దేశం భాగుంటుంది అని రైతులకు





సన్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ బోనస్ 500 రూపాయలు చెల్లించడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ఒక్కటిగా నెరవేరుస్తున్నం అని ప్రజా పాలన అందిస్తున్న మా ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విషం కక్కుతూ విమర్శలు చెయ్యడం సబబు కాదని మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు బుద్ధి చెప్పిన వాళ్ళ బుద్ధి మారటం లేదని మంత్రి వర్యులు సీతక్క గారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు రైతులు బిఆర్ఎస్ నాయకుల నమ్మద్దూ అని ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి వైస్ చైర్మన్ మర్రి రాజు తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలి**

**-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్26,మేజర్ న్యూస్ (సూర్య): ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు.సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు.మహబూబ్ నగర్ రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా



సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,మందిరం నుండి అదనపు కలెక్టర్లు రెవెన్యూ, స్థానిక సంస్థలు, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీర బ్రహ్మాచారి, ఆర్డీవో కృష్ణవేణి, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఎ వో విజయనిర్మల, డి హెచ్ ఎస్ ఓ మరియన్న, డి ఎం ఓ వెంకటేశ్వర్లు, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తదితరులతో కలిసి పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించిన బిఎస్ఎస్ నాయకులు

శాయంపేట, నవంబర్ 26, ( సూర్య న్యూస్) : 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ని అంబేద్కర్ విగ్రహానికి బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఆధ్వర్యంలో పూలమాల వేసి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, జర్నలిస్ట్ అంకేశ్వరపు ఐలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాయడం కోసం అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశ స్థితిగతులను అర్థం చేసుకొని భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ లేకుంటే ఈరోజున దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజలు ఒక్కరు కూడా స్వేచ్ఛగా సోదర భావంతో సమానత్వంతో జీవించేవారు కాదని అన్నారు. అంబేద్కర్ సొంత కుటుంబాన్ని త్యాగం చేసి బడుగు బలహీన వర్గాల కోసం వారి



అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకు దిక్సూచిగా ఉందని అన్నారు. అంబేద్కర్ ను తను రాసిన రాజ్యాంగాన్ని కొంతమంది మతోన్మాద శక్తులు కలిసి అవమాన పరుస్తున్నారని, ఈ విధానాన్ని ఇప్పటికైనా మానుకోని, రాజ్యాంగ స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలని,అంబేద్కర్ ఆలోచన విధానం కొనసాగించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ ప్రసాద్, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ పి ప్రావిణ్య



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపడుతున్న జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు సంబంధించి జంక్షన్ కూడలితోపాటు ఆర్టీసీ ప్రాంగణ స్థలాన్ని కుడా అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి తో పాటు సుం దరీకరణ కు కుడా ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను కుడా అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కుడా పీవో అజిత్ రెడ్డి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు సంబంధించన వివరాలను కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, తహసిల్దార్ జగత్ సింగ్, మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

### ఘనంగా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

### మహనీయులను స్మరించుకుంటూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మంత్రి దనసరి అనసూయ సీతక్క




ఏటూరు నాగారం నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: అంబేద్కర్ అందరివాడు వారి స్పూర్తితో మహనీయులను స్మరించుకుంటూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలిగ్రామాల అభివృద్ధి చెందినప్పుడే అంబేద్కర్ కలలు నిజమవుతాయి. రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలు నిజం కావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క. అన్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కొమరం భీమ్ జంక్షన్ వద్ద మంగళవారం అంబేద్కర్ రచన దినోత్సవాన్ని పురస్కరించుకొని దళిత ఐక్య సంఘాలు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో రచన దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘాల నాయకులు. విగ్రహ ప్రతిష్టాపన నాయకులు. విగ్రహ దాత నామకరం చందు గాంధీ. దళిత ప్రజాసంఘాల నాయకులు గంపల శివకుమార్. వేల్పుల సమ్మక్క. మాదరి మధు. చెన్నూరి బాలరాజు. కొండ గొర్ల పోశయ్య. మధుబాబు. గోగు మల్లయ్య. చిన్ని కృష్ణ. నేగరకంటి సురేష్. మాదరి రాంబాబు.మదరి మధు జిల్లా కో కన్వీనర్ కాళ్ళ రామకృష్ణ. మదరి రాంబాబు. మదరి సురేష్. మదరి రాంబాబు. పేయల రాకేష్. నారా ప్రశాంత్ బోడా శంకర్. రాంబాబు. మదరి నరేష్. కర్నే బాలరాజు. సూడిది పెద్ద సమ్మయ్య సూడిది బక్కయ్య. కొమ్మిరె రాములు. మాదరి రమేష్. కుక్కల రాములు. పెంచికల లక్ష్మీనారాయణ. జూపాక నవీన్. సాధన పల్లి జయంతు. పయ్యల అశ్విక్. పేయ్యల రత్విక్ తదితరులు పాల్గొన్నారు .

# అభివృద్ధికి మూలం సైన్స్

### విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానం పెంపొందించుకోవాలి

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి జిల్లాసైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



నర్సంపేట, నవంబర్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధికి మూలం సైన్స్ అని విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానం పెంపొందించుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేటలోని శివాని పబ్లిక్ స్కూల్లో ఘనంగా ప్రారంభమైంది. నేటి నుండి 28వ తేదీ వరకు నిర్వహించ నున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య, అలుగు బెల్లి నర్సిరెడ్డి ,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి, వనరుల పెంపునకు సైన్స్ దోహదం చేస్తుందన్నారు. సైన్స్ ఫెయిర్ లాంటి ఎగ్జిబిషన్లు నిర్వహిం చడం వల్ల విద్యార్థులలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని తెలిపారు. బాలలు అనారోగ్యం బారిన పడకుండా సేంద్రీయ వ్యవసాయం ద్వారా తయారైన ఆహారం తినాలని పేర్కొన్నారు. భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశమని,నూతన టెక్నాలజీని విద్యార్థులు ఆవిష్కరించి భావి శాస్త్రవేత్తలుగా తయారై ఉత్పత్తిని పెంపొందించే పనిముట్లు, వంగడాలను కనిపెట్టాలని కోరారు. అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ




విషయాల పైన ఆసక్తి పెంపొందించుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్ర సాంకేతి కతపైన విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్లు, ఇన్స్పైర్ కార్య క్రమాలు నిర్వహిం చడం ప్రశంస నీయ మన్నారు. ఎమ్మె ల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలని, సైన్స్ ఫేర్ వంటి కార్యక్ర మాల ద్వారా విద్యా ర్థుల్లోని అంతర్గత నైపుణ్యాల వెలికిలోకి వస్తాయన్నారు. పాఠశాలల్లో కూడా తాము నేర్చుకున్న విషయాల పైన మిగతా విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి , వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా పరిషత్ సీఈవో రాం రెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఆర్ డి ఓ పి. ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కొల్లూరి ఫ్లోరెన్స్, ఉండ్రాతి సుజన్ తేజ, కె. సుభాష్, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, శివాని పబ్లిక్ స్కూల్ మోతే సమ్మిరెడ్డి, కరస్పాండెంట్ రాహుల్ వర్మ, ట్రస్మా నాయకులు నాగార్జున రెడ్డి, రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు పట్టాభి,వివిధ కమిటీల బాధ్యులు, ప్రెస్ కమిటీ కన్వీనర్ ఎల్ సుధాకర్ రావు, కో కన్వీనర్ పిన్నింటి బాలాజీ రావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

### కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో

### రాజ్యాంగ దినోత్సవ వేడుకల

### భారత దేశం యొక్క అత్యంత విశిష్టత మన

### రాజ్యాంగమని కొనియాడిని జిల్లా కలెక్టర్

వరంగల్ టౌన్, నవంబర్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: భావి భారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసు కోవడంతో పాటు పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా



విచ్చేసి ప్రారంభించారు. వ్యాసరచన, వక్తృత్వ వికాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్న కలెక్టర్ రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపం



చంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఆదేశిక సూత్రాలు హక్కులు విధుల గురించి చదవడంతో పాటుగా ఆచరించడంపై సైతం దృష్టి సారించాలని సూచించారు. పౌరులుగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుండాలని తెలిపారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థులలో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహదపడ్డారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ భారత రాజ్యాంగం



ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తున్నదని తెలిపారు. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ రాజ్యాంగ రచనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. రాజ్యాంగ పీఠిక ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం తెలుసుకోవచ్చునని వివరించారు. రెండు రోజుల పాటూ కొనసాగే ఈ ఎగ్జిబిషన్ను వీక్షించాలని ఆయన కోరారు. ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్రంలో 106 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని పేర్కొన్నారు. రాజ్యం పదిలంగా ఉంది అంటే అందుకు కారణం సామాన్య జనం అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది తోపాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### కత్తి కంటే పదునైనది ఓటు హక్కు

జనగామ అర్బన్, నవంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికావొస్తున్న సందర్భంగామంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో ధూం.. ధాంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, జనగామ ఆర్డీఓ గోపీరామ్, జనగామ ఏసీపీ పార్థసారథి, ఘనపూర్ (స్టేషన్) ఏసీపీ భీమ్ శర్మ లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ఆరంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం మనకు ఎంతో గర్వ కారణమన్నారు .ఈరోజు మన అందరికి ఎంతో ప్రత్యేకమైన రోజన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని





రచించారని, రాజ్యాంగ రచనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. నిజానికి ఆయనే లేకుంటే దేశాన్ని తలచుకుంటేనే భయమేస్తుందని తెలిపారు.దేశంలో సమ సమాజం ఏర్పడాలనే లక్ష్యంతో రాజ్యాంగం మనకు కత్తి కంటే పదునైన ఓటు హక్కును కల్పించిందన్నారు. ఆ ఓటును ప్రజలు అమ్ముకోకూడదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవా లని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్ద పీఠ వేయాలన్నారు. 50,000 కొత్త ఉద్యోగాలను ఇచ్చిన మొదటి ప్రభుత్వం తెలంగాణ అని, రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో పంట రుణాలను మాఫీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, ఎటువంటి వివక్ష లేకుండా భావ



ప్రకటన స్వేచ్ఛా హక్కు, సౌభ్రాతృత్వ స్వేచ్ఛా హక్కులను అనుసరించాలని, ప్రభుత్వం నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1,29,29,323 మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించున్నారని, దీని ద్వారా మహిళలకు రూ. 61 కోట్ల 57 లక్షల 55 వేల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 87,630 జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని, 87,630 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని, దీని ద్వారా రూ. 19 కోట్ల 8 లక్షల రాయితీ అందజేసిందని చెప్పారు.రైతు రుణ మాఫీ పథకం కింద 57,347 మంది రైతన్నలకు రూ. 487 కోట్ల 13 లక్షల 59 వేల రుణ మాఫీ జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 3,750 మంది పేదలకు రూ. 5 నుంచి రూ. 10 లక్షల వరకు చికిత్సలు పొందారని తెలిపారు.రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1,19,58 మందికి లబ్ధి చేకూరిందని, ఇందుకు గాను రూ. 4 కోట్ల 52 లక్షల సబ్సిడీ అందించిందన్నారు. యువ వికాసం పథకం కింద జిల్లాలో 58 నర్సుల ఉద్యోగాలు, 198 డీఎస్సి టీచర్ ఉద్యోగాల నియామక పత్రాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఉపాధి హామీ పథకం, స్వచ్ఛతా-హీ-సేవాలో, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన కళాకారుల బృందాలకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువతీ యువకులు, పోలీసు అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల విషయంలో

# నిర్లక్ష్యం వహిస్తే సహించను

ప్రజలతో స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పరకాల, నవంబర్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా మంగళవారం పరకాల ఏసిపి కార్యాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ తనీఖీ చేసారు. తనీఖీ కార్యక్రమంలో భాగంగా ఏసిపి కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి ని అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరకాల సబ్‌డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు కు అధికారులు చోరవ చూపించాలని, నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని తెలిపారు. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించ డంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ ఏసిపి కార్యాలయ అవరణలో మొక్కను నాటారు. తనీఖీలో ఈస్ట్జోన్ డిసిపి రవీందర్, ఏసిపి కిషోర్కుమార్, పరకాల సబ్‌డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్.ఐలు రమేష్, శివకృష్ణ, అశోక్,ప్రమోద్ కుమార్, పరమేశ్, యం.డి యాకూబ్తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలులో

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

30వ తేదీన రైతు పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భూపాలపల్లి రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు ను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రులు, సీఎస్ శాంతి కుమారి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ ఇతర సీనియర్ అధికారులతో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో గతంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, అక్రమార్కుల పట్ల కలెక్టర్లు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అవసరమైతే సివిల్ సప్లై చట్టం విని యోగించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం తేమ, తాలు పేరుతో అక్ర మాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవా లని, చట్టాలను విని యోగించి కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. గతంలో తీసుకున్న ధాన్యం విషయంలో కూడా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. మిల్లర్లుతో సమావేశాలు నిర్వహిస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.జిల్లా ఇంచార్జి మంత్రులు వారి కేటాయించిన జిల్లాలలో పర్యటించాలని, ఎప్పటి కపుడు జిల్లాలకు కేటాయించిన సీని యర్ ఐఏఎస్ ప్రత్యేక అధికారుల తో సమీక్షలు నిర్వహించాలని , మంత్రులు జిల్లాలలో పర్య టిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవే క్షణ చేయాలని సూచించారు. మంత్రులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై పూర్తి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి 24 గంటలు అందుబాటులో ఉంటారని ఏదైనా సలహాలు సూచనలకు సంప్రదించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 30వ తేదీన రైతు దినోత్సవం ఘనంగా నిర్బహించాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుంది, ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉందనే అంచనాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. మిల్లులో ఓపిఎమ్మెస్ వేగవంతం చేసేందుకు ప్రత్యేక అధికారు లను నియమించనున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు జాప్యం లేకుండా ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రైతు పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్ అంటే తెలంగాణ కు దిక్సూచి




హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: చరిత్ర ఎప్పటికి చెరిగిపోదని కేసీఆర్ అంటే తెలంగాణ కు దిక్సూచి అని ఎమ్మెల్సీ, దీక్షాదివస్ కార్యక్రమ జిల్లా ఇంచార్జ్ వాణిదేవి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వాణిదేవి మాట్లాడుతూ నవంబర్ 29న తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మక రోజు అన్నారు.

అప్పుడున్న పరిస్థితులలో కేసీఆర్ చేసినటువంటి దీక్ష ను చూసినటువంటి వారు ప్రతి ఒక్కరు కంటతడి పెడతారని తెలిపారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నాడు ఉద్యమానికి కేంద్ర బిందువుగా ఉమ్మడి జిల్లా నిలిచిందని, నాటి ఉద్యమ సహచరుల కృషి మరవలేనిదని చెప్పారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హనుమకొండ జిల్లాలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మలిదశ ఉద్యమానికి మలుపు, స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి ఉదిన రోజు నవంబర్ 29 అని అన్నారు. నవంబర్ 29 , 2009 న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఆ రోజు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు అని కొనియాడారు. అమరుల త్యాగాలు ఉద్యమ కారుల పోరాటాలు , తెలంగాణ ప్రజల తెగువ , స్వరాష్ట్ర కాంక్షే తెలంగాణ స్వ రాష్ట్ర ఏర్పాటుకు కారణమయ్యాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వొడి తల సతీష్ బాబు, చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలన ని యంత పాలన, ఏక ఛత్రాధిపత్యంలా ఉందని చెప్పారు. బూతులు మాట్లాడుతున్నారని పబ్లిక్ ను డైవర్షన్ చేస్తూ సంక్షేమ అభివృద్ధిని మరిచారని తెలిపారు. సమావేశంలో రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులతో కూలీలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## ఎమ్మెల్సీలు నర్సారెడ్డి బసవరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ సత్య శారదలతో కలసి దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో ఈజీఎస్ పనులను ప్రారంభించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



దుగ్గొండి నవంబర్ ( మేజర్ న్యూస్): ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా రంజక పాలన అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకెళుతున్నదని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.మంగళవారం దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధ హామీ పథకం కింద మంజూరైన పనులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద శారదతో కలిసి విజయోత్సవ వేడుకలు నిర్వహించి ఈజీయస్ పనులను ప్రారంభించారు. ఎన్ ఆర్ జి ఎస్ కూలీలను వారు సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలు నిజం కావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని, గ్రామీణ ఉపాధి పథకం కింద




కూలీలు పలు రకాల పనులు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రతి పల్లెలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. 2006 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి గ్రామాలలోని కూలీలకు పనులు కల్పించాలని ఉద్దేశంతో కూలీలకు పనులు కల్పించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేశారని అన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ పథకం ద్వారా విడుదల అవుతున్న నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు, చెరువుల లో పూడికతీత, డ్రైనేజీ పనులు, భవన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.

# గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో తండాలు కంచుకోటలా నిలిచాయి: ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

నెల్లికుదురు నవంబర్ 26 మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మండలంలోని గిరిజన తండాలునిజాయితీగా అత్యధిక మెజారిటీతో కంచుకోటలా నిలబడ్డాయని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని హేమ్ల తండాగ్రామ పంచాయతీ భవనానికి,రత్తిరామ్ తండాలోఅంగన్వాడి భవనానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజాదారణతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగాప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగాప్రతి గ్రామంలో పండుగ వాతావరణం జరుపుకోవాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పంచాయతీరాజ్ మంత్రి సీతక్కతెలి





యజేయడంతోవారి ఆదేశాల మేరకు గ్రామ గ్రామానప్రజా పాలన వారోత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని ఎమ్మెల్యే మురళి నాయక్అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన గిరిజన తండాలు ఎన్ని ఉన్నాయోఅక్కడ గ్రామపంచాయతీ అంగన్వాడి భవనాలుత్వరలో నిర్మిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్కే యాస్మిన్,ఎంపీడీవో బాలరాజు,ఎంపీ ఓ పద్మ,పంచాయతీ కార్యదర్శి చందన,గండు అనిల్ కుమార్,సిడిపిఓ కమలాదేవి ,సూపర్వైజర్లు మల్లేశ్వరి,నాగమణి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,లక్ష్మారెడ్డి,మాజీవైస్ ఎంపీపీ వెంకటేష్,మండల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న ఇండోర్ పొల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్ట్

నెక్కొండ నవంబర్ 26:నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దలదుల అఖిల్ రూపొందించిన ఇండోర్ పొల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్టు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురిని ఆకట్టుకున్నది. వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ విద్య వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేట మండలం మహేశ్వరం శివాని పాఠశాలలో మూడు రోజులపాటు జరుగుతోంది. ఇందులో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గైడ్ టీచర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థి అఖిల్ అంతర్గత కాలుష్య నియంత్రణ ప్రాజెక్టు రూపొందించి ప్రదర్శించారు. ఇంటిలో వాడే వివిధ రకాల పరికరాలు, ఉత్రే రకాలతో గాలిలో కాలుష్యం పెరుగుతుందని, బెంజిన్, ఫార్మాల్డిహైడ్ తదితర కారకాలు ఇళ్లలో నివసించే వారిలో శ్వాసకోశ వ్యాధులకు, దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణమవుతున్నాయని చూపించారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అంతర్గత కాలుష్యాన్ని నియంత్రించి న్యాచురల్ ప్యూరిఫైయర్స్ గా పేరొందిన ఇండోర్ ప్లాంట్స్ ను పెంచాలని సూచించారు.



తక్కువ ఖర్చుతో గాలి నాణ్యతను మెరుగుపరచుతూ ఇంటికి శోభను తెచ్చిపెడతాయని ఈ మొక్కల వినియోగంపై దృష్టి సారించాలని ప్రాజెక్టు ద్వారా తెలియచెప్పారు. మంగళవారం నాటి ప్రదర్శనలో ఇది పలువురిని ఆకట్టుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థి అఖిల్, గైడ్ టీచర్ శ్రవణ్ ను అభినందించి ప్రోత్సహించారు.



## భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికిచాటి చెప్పిన

# పవిత్ర గ్రంథం రాజ్యాంగం

## ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ విద్యార్థిరాజ్యాంగ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

నెల్లికుదురు నవంబర్ 26 మెజర్ న్యూస్ (సూర్య): భారతదేశ ఖ్యాతి నిప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం రాజ్యాంగం అని, ప్రతి విద్యార్థి రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ అన్నారు.మంగళవారం మండలంలోని వావిలాల గ్రామంలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలోప్రధాన ఉపాధ్యాయులు కర్ణాకర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్నిపురస్కరించి,విద్యార్థులచే ప్రతిజ్ఞ చేపించి ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు .అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూదేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను తెలియజేస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని ఆమోదించినది ఈరోజేనని అన్నారు. అంతటి గొప్ప రాజ్యాంగం గురించి ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ,రజిని, కాస్వాల్ బేగం ,సంతోష్, అంగన్వాడి టీచర్ రాజ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



శాయంపేట, నవంబర్ 26, ( సూర్య న్యూస్) : మండలంలోని పెద్ద కొడపాక ఐకెపి సెంటర్ ను మరియు జోగంపల్లిలోని ఓడిసిఎంఎస్ ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కేంద్రాలను మంగళవారం హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి ఏఈఓ గంగా జమున, రైతులను పంట వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యంలో 17 శాతం తేమ ఉండేటట్లు చూడాలని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురాక ముందే తూర్పార పట్టి తేవాలని రైతులకు సూచించారు. మిల్లర్లు ఏమైనా ఇబ్బందులు తలపెట్టిన, ట్రాన్స్పోర్ట్ వాళ్లు ఇబ్బంది పెట్టిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ధాన్యం బస్తాలు మిల్లులకు పంపగానే రైతుల పేర్లు ఓపిఎంఎస్ లో కొట్టాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ, ఆర్ ఐ రమేష్ కన్నా,రైతులు పాల్గొన్నారు.



# సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

భీమదేవరపల్లి ,నవంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యుమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ను ఎన్యుమరేటర్ల సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాల





నమోదు ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను నమోదు చేస్తున్నారని, ఇప్పుటి వరకు ఎన్ని పూర్తి చేశారని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా పకడ్బందీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. ఇచ్చిన సర్వే వివరాలతో కూడిన పత్రాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి సంఖ్యను సరిచూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు

### జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా మహిళా, శిశు వయోవృద్ధులు, దివ్యాన్గుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో. నిర్వహిస్తున్న జిల్లా స్థాయి దివ్యాన్గుల క్రీడా మహోత్సవ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని దివ్యాంగుల అద్భుత ప్రతిభను అభినందించారు. శరీరం సహకరించక పోయినా ఎందులోను తాము తక్కువ కాదని దివ్యాన్గులు ఆటల్లో పాల్గొని నిరూపించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాన్గుల సంక్షేమ అధికారి చిన్నయ్య, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనానికి భూమి పూజ



తరిగొప్పుల నవంబర్ 26 మేజేర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని కమ్మరిపేటలో ఉపాధి హామి నిధు లతో నిర్మించబోయే అంగన్వాడీ నూతన భవనానికి ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి మంగళవారం రోజున భూమి పూజ చేశారు. రూ.12 లక్షలతో ఈజీఎస్ పథకంలో అంగన్వాడీ సెంటర్ పక్క భవనం నిర్మాణం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరచారి, ఎంపీడీఓ దేవేందర్ ర్రెడ్డి, ఎంఈఓ నెల్లుట్ల జానకి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రంగమ్మ, మండల నాయకులు చిలువేరు లింగం, చెన్నూరి సంజీవ, వెంకట్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయిల్ల రాజు, అంకం రాజారాం, సుధీర్, సుదర్శన్ గౌడ్, రామరాజు, రమేష్, మహిపాల్, జుంలాల్ నాయక్ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం (రూరల్) నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం గణపురం మండలం అప్పయ్యపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును తనిఖీ చేస్తూ,ట్యాబ్ ఎంట్రీ లో ఆలస్యం జరుగకుండా వేగంగా చేయాలని ఆదేశించారు. మిల్లింగ్ ఎంట్రీలు కూడా సకాలంలో చేయడం వల్ల రైతులకు డబ్బులు వేగంగా చెల్లించడానికి వీలుపడుతుందని తెలిపారు. సకాలంలో చెల్లింపు చేయడంతో రైతుల అవసరాలకు డబ్బు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో అధికారులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎఫ్ఏక్యూ వచ్చిన ధాన్యం కొనుగోలు లో జాప్యం చేయొద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండటం వల్ల ఇతర రైతులు ధాన్యం ఆరబెట్టటానికి. ఇబ్బంది ఉంటుందని అందువల్ల



తక్షణమే రవాణా చేయాలని సూచించారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని మరింత సన్నద్ధతో ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, పిఏసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, సీఈఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుగులోని వెంకన్న జాతర మిగులు బడ్జెట్ రూ.3 లక్షల 50 వేలు



రేగొండ,నవంబర్26(మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలోని తిరుమలగిరి గ్రామ శివారులో ప్రతి యేటా కార్తీక పౌర్ణమికి ఐదు రోజుల పాటు జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 18వ తేదీన ముగిసాయి. దీంతో జాతర హుండీ ఆదాయం,జాతర ఆదాయం మొత్తం ప్రతి యేటా లెక్కలు వేయాగ జాతర ఖర్చులు పోను ఒక్క రూపాయి కూడా ఆదాయం మిగిలేది కాదని ప్రతి యేటా స్వామి వారే బాకీ ఉండేవారని కానీ జాతర చరిత్రలో తొలిసారిగా ఎన్నడూ లేని విధంగా అన్ని ఖర్చులు పోను అక్షరాల రూ.3 లక్షల 50 వేల రూపాయల మిగులు బడ్జెట్ నిల్వకు రావడం జరిగిందని జాతర ఛైర్మెన్ రొంటాల వెంకటస్వామి అన్నారు. జాతర మొత్తం ఆదాయం 12 లక్షలు రాగా అన్ని ఖర్చులు,దేవాదాయ శాఖ కాంట్రిబ్యూషన్ చెల్లింపులు రూ.1,90,000 లు పొగా ఇంకా జాతర నిల్వకు రు. 3,50,000 లు మిగిలాయని తెలిపారు.జాతర ఇంత పెద్ద విజయం సాధించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి, జాతర డైరెక్టర్ల కు, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, గ్రామ ప్రజలకు పేరు పేరున ఛైర్మెన్ రొంటాల వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సదయ్య



టేకుమట్ల,నవంబర్26 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో మంగళవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సదయ్య ఆధ్వర్యంలో డిసెంబర్ 6న వరంగల్ నగరంలో జరిగే జన సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దిబ్బంకర్ భట్టాచార్య,కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి,రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా హాజరవుతున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమౌతుంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి మూలంగా సన్నా చిన్న కారు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు మహిళలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారింది హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి కుల దురంకర హత్యలకు తెలంగాణ కేంద్రంగా మారింది పోడు భూముల సమస్య పరిష్కరించలేదు ఆదివాసీలు గిరిజనులు అభద్రత భావంతో బతుకులు వెళ్లదీస్తున్నారు విద్యార్థులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడింది విద్యారంగం నిర్వీర్యం చేయబడుతుంది ప్రజలకు వైద్యం అందని ద్రాక్ష లాగా మారింది వైద్య రంగాన్ని ప్రక్షాళన చేయవలసి ఉంది అసంఘటితనంగా కార్మికులలో కష్టాల సుడిగుండంలో కన్నీరు పెడుతున్నారు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానన్న ప్రభుత్వం ఇవ్వడం లేదు చెరువులను కుంటలను సహజ వనరులను ప్రభుత్వ భూములను పెద్దలు కబ్జా చేసి దోచేస్తున్నారు వాటి రక్షణకు పూనుకోవాలి ఇలా ప్రతి రంగంలో నిర్లక్ష్యం చేయబడి రాష్ట్ర అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనవైపు వెళుతుంది గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుంది ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు ఇలాంటి సమయంలో చైతన్యవంతమైన తెలంగాణ కోసం మళ్లీ పోరాటం చేయాలని జనసభ జరుగుతుంది అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రైతులు పండించిన ప్రతి వరి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### రైతులు మధ్య దళాలను ఆశ్రయించవద్దు
### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడొద్దు
### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



టేకుమట్ల నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రతి వరి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట, గుమ్మడవెల్లి కుందనపల్లి, వెల్లంపల్లి, ఎంపేడు గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాలు, తేమ లేకుండా 17 శాతం మాచర్ వచ్చే విధంగా ఆరబెట్టి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, మధ్య దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు వరి ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోద్దని ఆయన అన్నారు. వరి ధాన్య కొనుగోలు కేంద్ర నిర్వాహకులు 40 కిలోల 650 గ్రాముల తూకం వేయాలని, తూకంలో అవకతకవలు జరిగినట్లుగా తేలితే వరి కొలుగొని కేంద్రాల నిర్వాహకులపై, మిల్లు యజమానులపై చర్యలు తప్పవని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని విధాల వసతులు తప్పనిసరి కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు.



ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వరి ధాన్యం దొడ్డు రకం 2300 రూపాయలు, సన్నధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనసులు ప్రభుత్వం ప్రకటించిందని రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ఎంపీడీవో పనస అనిత, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వై నాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, చిట్యాల పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాదం కొమురయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమరుగుల సంపత్, లింగంపల్లి కిరణ్ రావు, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, ఏఈ సూర్నపు హరీష్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, మండల నాయకులు వంగ నరేష్ , కొలుగూరి అనిల్ , బిక్కినేని సంపత్ రావు, కూర వెంకట రాజిరెడ్డి, గునిగంటి మహేందర్ గౌడ్, నాంపల్లి వీరేశం, ఎలబోయిన రాజేందర్, కొయ్యల చిరంజీవి, అడగానీ రామారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు , వంగ ప్రభాకర్, వంగ కుమారస్వామి , పిఏసిఎస్ సీఈవో మెరుగు మొగిలి ,ఆయా గ్రామల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే బలం

### కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్

వర్ధన్నపేట.26నవంబర్(మేజర్ న్యూస్ సూర్య):డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదు అని వర్ధన్నపేట కాంప్లెక్స్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ 200 మంది విద్యార్థులు గ్రామంలో ఫిరంగిగడ్డ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు విద్యార్థులకు,ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు





మాట్లాడుతూ1949 నవంబరు 26వ తేదీన కానిస్టిట్యుయేంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా కానిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియాను అడాప్ట్ చేసుకుందన్నారు.1950 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అమలులోకి వచ్చి నవంబర్ 26వ తేదికి 75 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.భారతదేశంలో ఎన్నో మతాలు,కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే.అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుడు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నాము. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు సాధు రమేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బరిగెల దేవయ్య,కుమారస్వామి,అశోక్ కుమార్, మదన్మోహన్,లలిత్ కుమార్,సునీత,కళ్యాణి, సుధారాణి,ప్రియదర్శిని,మంజు సుప్రియ,ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు భ్యాల బెట్రిస్, రాజకుమారి, రహీం ,సురేష్,జూనియర్ అసిస్టెంట్ అంజలి,గాయాల సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

చెన్నారావుపేట నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు గ్రామాలలోని ప్రజలకు అందించవలసిన వైద్య సేవల గురించి వివరించారు. అలాగే వైద్య సిబ్బంది ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ విధులను నిర్వర్తించాలని సూచించారు.ప్రతి మంగళ వారం మహిళలకి ప్రత్యేకంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం అవసరం ఐతే హైయర్ సెంటర్ కి రేఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ



ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సరోజ,పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



చెన్నారావుపేట నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంను మంగళవారం నిర్వహించారు. చెన్నారావుపేట పశువైద్యదికారి మంజిలాల్, ఉప్పరపల్లి పశువైద్యాధికారి రాధికలు హాజరై ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్య శాలల్లో మరియు గోపాల మిత్రల వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో 86 పశువులు రాగా 31ఎదకు రాని, 35 దూడలకు నట్టల నివారణ మందులు 3 కృత్రిమ గర్భధారణ 6 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ మహమ్మద్ జహంగీర్, గోపాలమిత్రలు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రమేష్, మధుకర్, ప్రసాద్, అక్బర్, యాకుబ్, పాడి రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళకు రూ.30 వేలతో వైద్యుల బృందం పూజా సామాగ్రి వితరణ



గణపురం( రూరల్ )నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య :కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యుల బృందం, నర్సింగ్ సూపరిండెంట్లు, హెడ్ సిస్టర్ల ఆధ్వర్యంలో శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు రూ.30 వేల తో ధూపం, దీపం, సాంబ్రాణి పూజ సామాగ్రిని మంగళవారం అందజేశారు. పూజా సామాగ్రి అందజేసిన వారిలో డాక్టర్ తులసి-రాంప్రసాద్ రెడ్డి ,డాక్టర్ సుప్రియ, డాక్టర్ ప్రణీత్ డాక్టర్ రమ్య ప్రియా నర్సింగ్ సూపరిండెంట్ జయలక్ష్మి- శ్రీనివాస్ స్వర్ణలత- రవీందర్ హెడ్ సిస్టర్ రాణి జ్యోతి వెంకట నారాయణ ఉమామహేశ్వరి- ధర్మ శివ సూర్యనారాయణ, వ్యాంసాని రూపశ్రీ- రాజు దంపతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని ఆలయానికి అందజేశారు.

## జిల్లాస్థాయి విద్యా , వైజ్ఞానిక ప్రదర్శనకు తరలిన సిద్ధార్థ విద్యార్థులు




చెన్నారావుపేట నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలకు చెందిన విద్యార్థులు తరలి వెళ్లారు. మంగళవారం నర్సంపేటలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించడానికి విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్లతో తరలినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మిత్రుడికి ఆర్థిక సహాయం అందించిన తోటి మిత్రులు

చెన్నారావుపేట నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన పోతరాజు మహేష్ కు చెందిన టెంట్ హౌస్, డిజె సామాగ్రి ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయాడు. విషయం తెలుసుకున్న అతని తోటి మిత్రులు రూ.43 వేల 500 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు రాజు, శ్రావణ్, కుమార్, రవికాంత్, గిరిబాబు, కుమార్, కరుణాకర్, సంపత్, రాజు, మహేందర్, కుమారస్వామి, అనిల్, రమేష్, వంశీకృష్ణ, రంజిత్, వినోద్, దేవేందర్, శ్రీకాంత్, రజాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాత్రూం పైపు పై ఎర్ర పూల చెట్టు...!



చెన్నారావుపేట నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): బాత్రూం పైపు పై ఎర్ర పూలచెట్టు పలువురిని ఆకట్టుకుంటుంది. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం కొమ్మాలు ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన బాత్రూంకు సంబంధించిన పైపు పై పూల చెట్టు మొలిచి ఎర్రని పూలను పూస్తూ పలువురిని ఆకర్షిస్తుంది.

## సిద్ధార్థలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): మండల సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



వెంకటాపురం నూగూరు నవంబర్ 26 సూర్య మేజర్ న్యూస్ : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పిఏసిఎస్ ఛైర్మన్ చిడెం మోహన్ రావు బర్లగూడెం లో వెంకటాపురం గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టిన ఈజీఎస్ పథకం గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని, ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి, లబ్ది దారులకు మేలుచేసే విధంగా పనిచేయాలని కోరడం జరిగింది.తదనంతరం బర్లగూడెం, వెంకటాపురం గ్రామంలో జరిగిన క్యాటిల్ షెడ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం**

**ప్రభుత్వ పథకాలను చూసి ఓర్వలేకపోతున్నారు**

**అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి**

**భూపాలపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**

**గణపురంలో మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తాం**

**ప్రజా పాలన విజయోత్సవ సభలో**

**మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ.15 కోట్లతో గుర్రంపేట రోడ్డు,50 లక్షలతో**

**రేణుక ఎల్లమ్మ గుడికి శంకుస్థాపన**

గణపురం, గణపురం (రూరల్) మేజర్ న్యూస్ సూర్య: మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలని తపనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం గణపురం మండలకేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొన్నారు. మొదట రూ.15 కోట్లతో వెలుతుర్లపల్లి నుండి గుర్రంపేట వరకు బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గణపురం మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 50 లక్షలతో



ఎమ్మెల్యే గండ్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తూ కష్టపడుతున్న వ్యక్తి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని పేర్కొన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే అని కొనియాడారు. నేటికీ రాజ్యాంగం ఏర్పాటు జరిగి 75 సంవత్సరాలు పూర్తి అవుతుందని ఈ శుభ సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉందని, ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం లేకుంటే భారతీయులకు ఎవరికి ప్రశ్నించే, జీవించే అందరూ సమానమనే హక్కులు లేకుండా పోయేవని తెలిపారు. మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని అందిస్తే దాన్ని ఆమోదించిన మహనీ



యుడు నెహ్రూ అని అన్నారు. నెహ్రూ కుటుంబం పేదలకు భూములు పంచాలి, సమానత్వం ఇవ్వాలి, రిజర్వేషన్స్ అమలు, అభివృద్ధి చేయాలని తపన బడిన కుటుంబమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి వడ్డీ లేకుండా మహిళా సంఘాలకి రుణాలు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200లోపు యూనిట్లు ఉచిత కరెంటు, పరిశ్రమలు ఏర్పాటు, యునిఫామ్స్ కుట్టే పనులు, మహిళా క్యాంటీన్లు, మహిళలకు పౌల్ట్రీ ఫామ్స్, గేదెలు పెంపకం వంటి వ్యాపారాలు చేసేందుకు 19 రకాల వ్యాపారాలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటే ఆ కుటుంబ సంతోషంగా ఉంటుందని.ఆ కుటుంబం సంతోషంగా ఉంటే ఆ ఊరు ఆ ప్రాంతం సంతోషంగా ఉంటుందని కాబట్టే ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం ఏ సమాజం



అయితే మహిళల అభివృద్ధి పథంలో ముందుతుంటారో ఆ సమాజం అభివృద్ధి చెందినట్లని తెలిపారు. డిసెంబర్ 9 నుండి మహిళలు హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రైతులకు రుణమాఫీ చేయలేదని కానీ 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఈ ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. 2.లక్ష లకు పైబడిన మిగిలిన రుణాలను కూడా లెక్కలు వేయడం జరిగిందని దాదాపు 10 వేల కోట్లు ఖర్చుతోందని అంచనా వేసినట్లు తెలిపారు. ఆడబిడ్డలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తుంటే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని పేదింటి బిడ్డలు మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని ఆ పథకాన్ని చూసి ఓర్వలేక పోతున్నారని తెలిపారు. పేదలకు లాభం జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు చేసిన అప్పులకు కోట్ల రూపాయలు వడ్డీ కడుతూనే ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టినందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గుర్రంపేట వెళ్లాలంటే రోడ్డు దాటలేక చాలా ఇబ్బందులు పడేవాళ్ళమని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు కృషితో 15 కోట్లుమంజూరు చేసామని నేడు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గణపురం నుండి గుర్రంపేట, చెల్పూర్ వరకు రెండు వరసలు రహదారిగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. గణపురం మండలంలో మహిళాశక్తి భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. సత్యనారాయణరావు తో కలిసి తప్పక ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. భూపాలపల్లి, ములుగు నియోజకవర్గాలను ఒకే నియోజకవర్గంగా భావించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించి అన్ని సమస్యలు సాధనకు కృషి చేస్తామని అన్నారు.

---

## భారత దేశానికి రాజ్యాంగమే దిక్సూచి



రాయపర్తి నవంబర్ 26(మేజర్ న్యూస్ సూర్య): భారత దేశానికి రాజ్యాంగం దిక్సూచి వంటిదని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగం 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చేసిన తహశీల్దార్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ చైర్మన్ ఐత రాజు మాదిగ విచ్చేసి మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ పటిష్టతతో దేశ అభివృద్ధి ప్రయాణం సాగుతుం దన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఉండాలని రాజ్యాంగం ఆశిస్తోందని, ఆ ఆశయాలను సజీవంగా ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. విభిన్నమైన మన దేశాన్ని.. రాజ్యాంగం ఏకీకృతం చేస్తోంది అన్నారు. రాజ్యాంగ నిర్మాణంపై ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు అని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే సుదీర్ఘమైన రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాచర్ల పరమేశ్వర్, గారె సందీప్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్, పిరని ప్రవీణ్, రాము, ప్రశాంత్, మధు, యాకయ్య పాల్గొన్నారు.

---

# సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**మోడల్ స్కూల్ సందర్శించి పిల్లలతో**

**మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ ప్రావీణ్య**

భీమదేవరపల్లి నవంబర్ 26 మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పర్యటించారు.మార్గమధ్యంలో కొత్తపల్లి గ్రామంలోని ముల్కనూర్ సొసైటీ బ్యాంకులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు నాణ్యత ప్రమాణాల గూర్చి అడిగి తెలుసుకున్నారు.తదనంతరం భీమదేవరపల్లి ఎంపీడీవో కార్యాలయం లో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యుమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ను ఎన్యుమరేటర్ల సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేస్తుండగా కలెక్టర్





పరిశీలించారు.సర్వే వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను నమోదు చేస్తున్నారని, ఇప్పుడు వరకు ఎన్ని పూర్తి చేశారని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు పొరపాట్లు చేసుకోకుండా పకడ్బందీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. ఇచ్చిన సర్వే వివరాలతో కూడిన పత్రాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి సంఖ్యను సరిచూసుకోవాలన్నారు.తదనంతరం ముల్కనూర్ లోని మోడల్ స్కూల్ పాఠశాల భవనం మరియు పరిసరాలను పరిశీలించారు మధ్యాహ్న భోజనం వంట గదిని పరిశీలించారు అంతేకాకుండా పిల్లలతో కలిసి కలెక్టర్ ప్రావీణ్య మధ్యాహ్న భోజనం చేశారు మధ్యాహ్న భోజనం ఎలా ఉందో పిల్లలు అడిగి తెలుసుకున్నారు మోడల్ స్కూల్ కు తగిన సౌకర్యాల లోపం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్ తో విత్తనాలు నాటే విధానంపై రైతులకు అవగాహన

### రైతులు వరి నాట్లలో జాగ్రత్తలు తీసుకుంటే మంచి ఫలితాలు

### పంట దిగుబడి,ఎరువల వాడకం పై రైతులకు సూచనలు

### జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ

### కొనయమాకుల రైతు వేదికలో రైతు నేస్తం ప్రోగ్రాం

గీసుగొండ నవంబర్ 26మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ మండలం కోనయమాకుల గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తం పై జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాగా రాజ్యాంగ దినోత్సవం పై రైతులకు అధికారులకు అవగాహన కలిపించి వారితో ప్రతిజ్ఞ చేపించారు.రైతులకు యాసంగి వరి సాగులో డ్రమ్స్ సిడర్ లేదా నేరుగా వెదజల్లే పద్ధతిలో రైతులకు సలహాలు సూచనలు తెలిపారు. అనంతరం ఎరువుల గోడౌన్ లో తనిఖీ చేపట్టారు.మండలంలోని గీసుగొండ, కొనాయిమాకుల, కొమ్మాల, మరియపురం, ధర్మారం గ్రామాలలో రైతు క్షేత్రాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు.జిల్లాలో యాసంగి వరి సాగు చేయుటకు నవంబర్ 10వ తేది నుండి డిసెంబర్ 20వ తేదీ వరకు వరి నారు పోయుటకు అనుకూలమైన సమయమని సూచించారు. డిసెంబర్ 20 తరువాత విత్తితే అధిక ఉష్ణగ్రత్త వలన నూక అధికంగా వస్తుందని,అకాల వర్షాలతో పంటలకు నష్టం జరుగునని పేర్కొన్నారు.నర్సంపేట డివిజన్ మండలాల్లో పాకాల చెరువు క్రింద ఉన్న రైతులు ఆలస్యంగా వరిసాగు చేయడం వలన వరి పంటలకు నష్టం కల్గుతుందని,ఏప్రిల్ మొదటి పక్షం లో కోతకు వచ్చే విధంగా యాసంగి వరి సాగు చేసుకోవాలన్నారు.

**డ్రమ్ సీడర్ తో విత్తు పద్ధతి లేదా వెదజల్లే పద్ధతి**

తెలంగాణలో వాతావరణంలో వస్తున్న మార్పుల మూలంగా సకాలంలో నార్లు పోయక పోవడం,నాట్లు వేయడం ఆలస్యం వల్ల వరి దిగుబడులు తగ్గుతున్నాయని,దీంతో నారును నెల రోజుల పాటు పెంచి నారు పీకి నాటు వేయడానికి అధిక ఖర్చుతోపాటు నీటి వాడకం అధికమవుతుందన్నారు. కూలీల కొరత కూడా చాల ఉందని,ఈ నేపథ్యంలో డ్రమ్ సీడర్ లేదా వెదజల్లే పద్ధతి తో వరిని నేరుగా పొలంలో విత్తుకోఉంటే కూలీ ఖర్చులు,సమయం ఆదా అవుతుందని అన్నారు.

**ఉపయోగాలు....** ఈ పద్ధతిలో నార్లు పెంచి, నాటు వేసే అవసరం ఉండదని, నాటుకు అవసరమైన కూలీల ఖర్చును ఆదా చేయవచ్చని,విత్తన మోతాదును సగానికి సగం తగ్గించవచ్చని తెలిపారు.సాళ్ల మధ్యలో యంత్రాలతో అంతరకృషికి వీలుంటుందని,నాటువేసిన వరి కన్న 7 -10 రోజులు ముందుగా వరి కోతకు వస్తుందని పేర్కొన్నారు.

**నేల తయారీ.....** సాధారణ పద్ధతిలో కంటే వీలైనంత బాగా చదును చేసుకోవాలని,ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరంగా ఉండడం చాలా అవసరమని,పొలంలో నీరు నిలువ ఉండకూడదని,నీరు ఎక్కువైతే బయటకి పోవటానికి ఏర్పాట్లు చేయాలని,పెద్దగా ఉన్న పొలాలను చిన్న మడులుగా విభజించుకుంటే చదును చేయడానికి నీరు పెట్టడానికి, విత్తనం చల్లడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు.విత్తే సమయానికి నీరు లేకుండా బురద ఉంటే చాలని,ఇసుక శాతం ఎక్కువగా ఉన్న నేలలో విత్తాలనుకున్న రోజే ఆఖరి దమ్ము చేసి చదును చేసి పలుచటి నీటి పొర ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.బంక నేలల్లో ఆఖరి దమ్ము చేసి చదును చేసిన మరుసటి రోజు విత్తుకోవచ్చని తెలిపారు



**విత్తన మోతాదు...** రకాన్ని బట్టి ఎకరాకు 10 - 15 కిలోలు అవసరమవుతాయని,కాండం గట్టిగా ఉండి వేరు వ్యవస్థ ధృడంగా ఉండి పడిపోని రకాలు మిక్కిలి అనుకూలమని అన్నారు. ఆయా ప్రాంతానికి అనువైన,రైతుకు ఇష్టమైన ఏ రకమైనా ఈ పద్ధతిలో నైనా సాగు చేసుకోవచ్చని తెలిపారు.

**విత్తన శుద్ధి...** లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపినా ద్రావణంలో 1 కిలో విత్తనాల చొప్పున 12 -24 గంటలు నానబెట్టి 24 గంటలు మండెకట్టి కొద్దిగా ముక్కు పగిలిన గింజలను వాడుకోవాలని పేర్కొన్నారు.

**విత్తే దూరం.....** డ్రమ్ సీడర్ డ్రమ్ములో మొలకెత్తిన విత్తనాలను నింపి మూత బిగించాలని,గింజలు రాలడానికి వీలుగా ప్రతి డ్రమ్ లో కేవలం 3/4 వంతు మాత్రమే మొలకెత్తిన గింజలను నింపాలని,గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగితే 8 వరుసల్లో వరుసకు వరుసకు మధ్య 20 సెం. మీ. దూరంలో గింజలు పడతాయన్నారు. తాడును వినియోగించి డ్రమ్ లాగితే వరుసలు బాగా వస్తాయని, కోనోవీడర్ తిప్పడానికి వీలుగా ఉంటుందని అన్నారు.వెదజల్లే పద్ధతిలో అనుభవం కలిగిన వ్యక్తి ద్వారా బురద పదనులో సమానంగా చల్లాలని తెలిపారు.

**ఎరువుల యాజమాన్యం.....** సాధారణ పద్ధతి లో సిఫార్సు చేసిన ఎరువులనే ఈ పద్ధతిలో కూడా వాడుకోవాలని,పూర్తి భాస్వరం, సగం పొటాష్



ఎరువులను ఆఖరి దమ్ములో వేయాలని,మిగిలిన పొటాష్ ను చిరు పొట్ట దశ లో నత్రజని ఎరువులతో కలిపి వేసుకోవాలని అన్నారు.దమ్ములో అధిక నత్రజని ఎరువులు వేయకూడదని, కలుపు ఎక్కువగా వస్తుందని,దమ్ములో 3 బస్తాలా సింగిల్ సూపర్ పాస్పేట్ లేదా ఒక బస్తా డి. ఎ. పి,15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకొని, విత్తిన 15 రోజులకు, పిలక దశలో, చిరుపొట్ట దశలో ఎకరాకు 40-45 కిలోల చొప్పున యూరియా చల్లుకోవాలని, ఆఖరి దఫా యూరియాతో పాటు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ తప్పనిసరి వేయాలని తెలిపారు.

**కలుపు యాజమాన్యం....** ఎకరాకు ప్రెటిలాక్లోర్ + సేఫ్ నర్ మందును 600 - 800 మి. లీ. విట్టిన 3- 5 రోజుల లోపు లేదా పైరజోసల్ఫ్యూరాన్ ఈథైల్ 80 - 100 గ్రా. 8 - 10 రోజులలో ఇసుకలో కలిపి పలుచటి నీటిపొర ఉంచి చల్లాలని,ఎకరాకు సైహలోఫాప్ పి బ్యుటైల్ 300 మి. లీ. (ఊద. ఒడిపిలి)లేదా ఫినాక్స్ ప్రాప్ పి ఇథైల్ 250 - 300 మి.లీ. విత్తిన 15 రోజులకు లేదా బిస్ పైరిబాక్ సోడియం 100 మి. లీ. విత్తిన 20 రోజులకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని అన్నారు.బిస్ పైరిబాక్ సోడియం వెడల్పాకు గడ్డి జాతిని అరికడుతుందని,వెడల్పాకు కలుపు నివారణకు 2,4 - డి సోడియం సాల్ట్ ఎకరాకు 400 గ్రా. విత్తిన 25 - 30 రోజులకు పిచికారీ చేయాలని,పంట దశను,కలుపు రకాన్ని బట్టి కలుపు మందును ఎంచుకోవాలని సూచించారు.

**నీటి యాజమాన్యం....** విత్తిన తరువాత మొదట్లో నీరు లేకుండా బురదగా మాత్రమే ఉంచాలని,నీరు నిల్వ ఉన్న చోట మొలక రాదని ,ఆ తర్వాత పలుచగా నీరు ( 2- 3 సెం.మీ. ) పిలకలు తొడిగే దశ వరకు ఉంచితే సరిపోతుందని, పైరు పొట్ట దశ నుండి పంట కోసే 7 - 10 రోజుల వరకు నాటువేసిన పొలం మాదిరిగానే నీటి యాజమాన్యం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కన్సల్టెంట్, జాతీయ ఆహార భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ పి. సారంగం,మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా సర్వే నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### గణపురం తాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



గణపురం ,నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: సర్వే నమోదు ప్రక్రియ లో ఎలాంటి తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం గణపురం తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే ఆన్ లైన్ ప్రక్రియ, ధరణి పెండింగ్ దరఖాస్తులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, డేటా ఎంట్రీ సమయంలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రతి దరఖాస్తు వివరాలు కచ్చితంగా తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయడానికి డేటా ఎంట్రీలో వేగాన్ని పెంచాలన్నారు.సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.సర్వే డేటా పూర్తి క్రమబద్ధంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సర్వే పై సిబ్బందికి మార్గదర్శకాలను అందించారు. పెండింగ్ దరఖాస్తులను వేగంగా పూర్తి చేయడంలో జాప్యం అనుమతించబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు దేశదారుధ్యాన్ని పెంపొందిస్తాయి

### భాజపా రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్



ఆత్మకూర్ నవంబర్ 26, ( సూర్య న్యూస్):క్రీడలు దేహదారుఢ్యాన్ని మానసికల్లోసాన్ని పెంపొందిస్తాయని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం గ్రామంలో రైజింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోతే ప్రశాంత్ ప్రథమ వర్ధంతిసందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడుతూ అంచలంచలుగా పైకి ఎదగాలని క్రీడాకారులను కోరడం జరిగింది ఈ క్రీడలు మానసిక ఉల్లాసనిస్తుందని అన్నారు. మిత్రుని జ్ఞాపకార్థంగా గ్రామంలో క్రీడలు పెట్టడం సంతోషకరమని వాళ్ళ మిత్రులను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల బిజెపి అధ్యక్షుడు బలవంతుల రాజు .పెద్దాపురం మాజీ సర్పంచ్ సాహోరే రాజేశ్వరరావు , బిజెపి మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు గౌడ్, రాయ రకుల్ రవీందర్ టిఆర్ఎస్ పెద్దాపురం అధ్యక్షులు. బిజెపి మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఊగసాయికృష్ణ , బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు చీకటి దిలీప్ బూత్ అధ్యక్షులు బత్తిని వీరస్వామి నకిన బోయిన రమేష్. వజ్ర రవికుమార్. సురేందర్,క్రీడల నిర్వాహకులు బత్తిని వంశీ, బత్తిని రాజశేఖర్, జిల్లా పెళ్లి నరేష్, కక్కెర్ల అరవింద్, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు

## అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కి బాంబ్ స్క్వాడ్ కానిస్టేబుల్ అంజయ్య ఎంపిక



మహబూబాబాద్,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):– రాంచీలో 2025 జనవరి 13 నుండి 17 వరకు జరిగే అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ 2నెలలు సెక్యూరిటీ వింగ్ మొయినాబాద్ లో ఇంటలిజెన్స్ ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రైనింగ్ కు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి బాంబ్ స్క్వాడ్ తనిఖీల్లోలో భాగంగా రూంసెర్చ్ విభాగానికి ఎంపికయ్యారు, ఈ సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్యని మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ అనిల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై కళాజాత

### - గాయకుడు గిద్దె రామనర్సయ్య



దంతాలపల్లి మండలం నవంబర్ 26(సూర్య మేజర్ న్యూస్):వేములపల్లి, కుమ్మరికుంట్ల, రమంజపురం పలు గ్రామాల్లో మంగళవారం గాయకుడు గిద్దె రామనర్సయ్య కళాబృందం చే మహబూబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై కళాజాత నిర్వహించారు ఈ సందర్భంగా రామనర్సయ్య పాటల మాటలతో ప్రభుత్వం ఇచ్చిన మహిళల కు ఉచిత పథకాలు ఉచిత బస్సు సౌకర్యం,గృహ జ్యోతి,గృహ లక్ష్మీ, రైతు భరోసా,పెన్షన్,దీపం పథకం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంకా అమలు చేయనున్నట్లు తెలియజేశారు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను త్వరలో ప్రభుత్వ అమలు చేయనున్నట్లు తెలియజేశారు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరించి అభివృద్ధి పథంలో నడపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారుద

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




గూడూరు నవంబర్ 26 మేజర్ న్యూ (సూర్య ): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోభారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిట్టి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఒక చట్టమని భారత ప్రజలందరికీ రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులను అందించిందని దాంతో పాటు ప్రతి ఒక్కరు విధులను కూడా నిర్వర్తించాలని హక్కులను అనుభవిస్తూ బాధ్యతతో కూడిన చదువులను పూర్తిచేయాలని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి వెళ్లాలని కళాశాల హాజరు శాతాన్ని పెంచుకొని ఇంటర్ పూర్తి చేయాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





### -ఎమ్మెల్యే డా మురళి నాయక్

### -గ్రామ పంచాయతి భవనం శంకుస్థాపన పనులు

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య):గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ మండలం సోమ్లా తండ గ్రామంలో గ్రామ పంచాయతి భవనం శంకుస్థాపన కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండీ గ్రామ పంచాయతీ భవనం లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయం లోనే మన సోమ్లు తండా కి గ్రామ పంచాయతీ భవనాన్ని ఎం ఆర్ ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధుల క్రింద మంజూరు చేయించి 20 లక్షల రూపాయల వ్యయం తో సోమ్లా తండా గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించబోతున్నందుకు చాలా సంతోషంగా



ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్ట కంటి రాంరెడ్డి,మాజీ సర్పంచ్ బాలాజీ, మాజీ ఎంపీటీసీ రామచంద్ర, గ్రామ అధ్యక్షులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్





### మహిళల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం
### అందులో ఒక ప్రయత్నమే
### ఇందిరమ్మ మహిళ శక్తి క్యాంటీన్
### ఇందిరమ్మ ప్రతి మహిళకు ఆదర్శం
### వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళలకు లక్ష కోట్ల
### రూపాయల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తాం
### ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళ శక్తి క్యాంటీన్ ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్థిరత్వం మరియు జీవితోన్నతికి క్యాంటీన్ ఒక మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా మైనారిటీ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# రైతు సంక్షేమమే మా ధ్యేయం



## దోర్నకల్ మండలవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్

దోర్నకల్ నవంబర్ 26: మేజర్ న్యూస్ (సూర్య)దోర్నకల్ మండల వ్యాప్తంగా కోనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ వారు మాట్లాడుతూప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేట్ ఏ రకం క్వింటల్ వరి ధాన్యానికి రూపాలు 2320, సాధారణ రకానికి 2300 ఇస్తున్నట్లు తెలిపారు. క్వింటా సన్నధాన్యానికి అదనంగా 500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు.ప్రజా



ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

## కిసాన్ మోర్చా, జాయిట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ప్రదర్శన




మహబూబాబాద్ టౌన్,నవంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఇచ్చిన దేశవ్యాప్త నిరసనలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమై ముకుంద దియోటర్ ముందు నుండి ఏరియా హాస్పటల్ మీదుగా తహసీల్దార్ కార్యలయం వరకు నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా గుజ్జు దేవేందర్,మేక వీరన్న గునుగంటి రాజన్న, హలవత్ లింగన్న శివారపు శ్రీధర్, బిళ్ళ కంటి సూర్యనారాయణ,సనప పోమ్మయ్య వహించిన దీనికి వ్యక్తులు మండల వెంకన్న,బి అజయ్ సారధి రెడ్డి ,గౌని ఐలన్న పాయం చిన్న చంద్రన్న.మాథర్,కంచ వెంకన్న లు పాల్గొని మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల మూలంగా దేశ ప్రజలు, రైతులు,కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని మండి పడ్డారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం, కార్మిక హక్కులను కాలరాస్తూన్నారని అన్నారు. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ,చట్టం,తీసుకురావాలని అన్నారు. కార్పొరేట్ శక్తుల, బహుళజాతి సంస్థలపై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై మోడీ ప్రభుత్వానికి లేదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను,తుంగలో,తొక్కిందని మండిపడ్డారు. మోటార్ రంగ కార్మికులకు 12



వేల ఆర్థిక సహాయం, రైతు రుణమాఫీ, ఫించన్ల పెంపు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం లాంటి హామీలు నీటి బుడగలు గానే మిగిలాయని ఎద్దేవా చేశారు. రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ లగచర్ల లాంటి ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల కు రైతు సాగు భూములను బలవంతంగా గుంజుకుంటుందని, ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టి భయబ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. అన్ని రకాల రైతు పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు 600 రూ,,లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జి.శక్రు,జడ సత్యనారాయణ,రేషపల్లి నవీన్, కొత్తపల్లి రవి, పైండ్లయాకయ్య. బాబన్న, పర్వత కోటేష్ ,ఏపూరి వీరబద్రం,చింతకుంట్ల వెంకన్న, వీరన్న,జిట్టబోయిన రామచంద్రు, తాజ్ పాషా, ఉమ్మగాని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్



దోర్నకల్ నవంబర్ 26: మేజర్ న్యూస్ (సూర్య)డిసెంబర్ 1న కురవి మండల కేంద్రంలో జరిగే టిఎస్ యుటిఎఫ్ 5వజిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లాఆడిట్ కమిటీ కన్వీనర్ వివేక్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అజీజ్,ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ తెలిపారు మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్సీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులకు వెంటనే ప్రాన్ నెంబర్లు ఇవ్వాలని వారుకోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధనాన్ని అమలు చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1,2 తరగతులను అంగన్వాడీలో కలుపవద్దని,పూర్వ ప్రాథమిక విద్యను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రారంభించాలని అన్నారు.ఎన్నికల్లో ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఎన్నో వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన సంవత్సర కాలంలో కంటి తుడుపు చర్యగా ఒక్క డిఎ ను ప్రకటించిందన్నారు.సిపిఎస్ సమస్య అలానేవుందని అన్నారు.ఈ నేపథ్యంలో జరిగే మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి,విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయులు సమస్యలపై విద్యారంగా అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.మహాసభలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ.రవి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా మండల నాయకులు సాహెబలి సోమనబోయిన. శ్రీను,శంకర్ కోట.వెంకన్న,రామకృష్ణ ,అమీన్,లక్ష్మీప్రసాద్,బుచ్చయ్య చంద్రశేఖర్,రాములు సీతారాములు, సీతారామారావు పాల్గొన్నారు

## హసన్పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్సిసి యూనిట్ ప్రారంభం



హసన్పర్తి, నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య) నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్సిసి మహిళా ఎన్సిసి యూనిట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ఎన్సిసి యూనిట్ ను కళాశాల ప్రిన్సిపాల్ బి. సునీత, పి.ఐ హవల్దార్ పి. ధర్మారావు, ఎన్సిసి ఇన్చార్జ్ ఆర్. సుమలతలు ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా హసన్పర్తి జూనియర్ కళాశాలలో మహిళ ఎన్సిసి యూనిట్ను ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఎన్సిసి తో విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఎన్సిసి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చక్రం రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్సిసి శిక్షణ కాలంలో విద్యార్థులకు వాసవి క్లబ్ ద్వారా స్నాక్స్, ఫ్రూట్స్ను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వాసవి క్లబ్ సభ్యులైన మంచెన శ్యాంసుందర్, చిదర పురవర్ధన్, వెలగందుల భీష్మనాదం, నాగమల్ల మాధవ శంకర్, అప్పని శంకర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాత విద్యా నికేతన్ హైస్కూల్లో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




హసన్పర్తి నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య). నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి సుజాత విద్యా నికేతన్ పాఠశాలలో మంగళవారం 75 వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారామ్ కర్ణ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ గురుమూర్తి శివకుమార్ గారు హాజరైనారు. ముందుగా రాజ్యాంగ రూపశిల్పిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటమునకు పూలమాల సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం ముఖ్య అతిథి శివకుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ అత్యంత పేదరికం నుండి పట్టుదలతో శ్రమించి అత్యున్నత చదువులు చదివి మన రాజ్యాంగాన్ని రచించడానికి అధ్యక్షునిగా వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగినది. రాజ్యాంగము 1950 జనవరి 26న అమల్లోకి వచ్చినది. ఆ సందర్భంగా మనం జనవరి 26 ను గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతున్నదని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి భారత పౌరులుగా మనకు ప్రాథమిక హక్కులని కాకుండా ప్రాథమిక విధులను కూడా పొందుపరచడం జరిగిందన్నారు భారత పౌరులమైన మనం బాధ్యతయుతంగా ఎవరి కర్తవ్యాన్ని వాళ్ళు సక్రమంగా నిర్వర్తిస్తూ దేశానికి సేవ చేసి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని విద్యార్థులుగా భావిభారత పౌరులుగా ఎదిగే మీరు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి మన పాఠశాలకు పేరు తేవాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ.. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం అని ఎనిమిది షెడ్యూలు 395 ప్రకరణలతో కూడుకున్న రాజ్యాంగము ఇప్పటివరకు సుమారు 110 సార్లు రాజ్యాంగ సవరణలు చేసి 12 షెడ్యూలు నాలుగు వందల పైచిలుకు ప్రకరణలు ఉన్నాయన్నారు. మనం రాజ్యాంగాన్ని గౌరవించాలని మనకు ఇంత స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ద్వారానే సమకూరినయని రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ గౌరవాన్ని పెంపొందించేలా అందరం కృషి చేయాలని కోరారు. పాఠశాలలో చదువుతోపాటు అనేక సహ పాఠ్యాంశాలకు ప్రాధాన్యమిస్తూ సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులుగా మీరు ఉన్నత చదువులు చదివి దేశభక్తిని కలిగి ఉండాలని బోధించినారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులచే రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, వెంకట్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రాధా కుమారి, సబిహ బేగం, సిహెచ్ సుచిత్ర, సిహెచ్ సంధ్య, జి. సంధ్య, ప్రవళికలు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధిలో దేశానికే తెలంగాణ ఆదర్శం



### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్

డోర్నకల్ నవంబర్ 26: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం కేంద్రంలో మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందించడమే మా ప్రభుత్వం లక్ష్యమని అందులో ఒక ప్రయత్నమే "ఇందిరమ్మ మహిళ శక్తి క్యాంటీన్" ఇందిరమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ స్వావలంబన సాధించాలన్నదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సంకల్పమని దేశంకోసం తన జీవితం పణంగా పెట్టిన ఇందిరమ్మ ప్రతి మహిళకు ఆదర్శం కావాలని

ఇందిరమ్మ రాజ్యం కోసం నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతుందని ఈ ఏడాది మహిళలకు వడ్డీ లేని రుణాలు25 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తామని హామీ ఇచ్చారు

# ప్రైవేట్ దవాఖానాలను పరిశీలించిన జిల్లా వైద్య శాఖ అధికారి





### విజయలక్ష్మి క్లినిక్ డయాగ్నస్టిక్స్ సెంటర్ కు నోటీసులు జారీ

### జిల్లా వైద్యశాఖ అధికారి జి మురళీధర్ నేతృత్వంలో

తొర్రూరు నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ గారి ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అందించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను మరియు వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బందిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్టు ఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ననుసరించి నడిపిస్తున్న సర్టిఫికెట్ గడువు తీరినా రెన్యూవల్ చేయించని విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ కు నోటిస్ లు జారీచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్పర్తి, నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండలం మడిపల్లి గ్రామంలో మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమారు 20 లక్షల రూపాయల నిధులు నూతన పంచాయతీ భవనానికి, సుదనపల్లిలోని అంగన్వాడి నూతన భవనానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ గ్రామ రైతులకు 436 మందికి 3కోట్ల 23 లక్షల రుణమాఫీ చేసామన్నారు. ఇంకా కొన్ని టెక్నికల్ సమస్యలతో రుణమాఫీ కానీ వారికి కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయడానికి కట్టుబడి ఉందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. గ్రామం లో



ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సిసి రోడ్లకు నిధులు కేటాయించామన్నారు. గ్రామ ప్రజలు పలు సమస్యలు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేయడంతో వాటిని పరిశీలించి త్వరితగరితన పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడమే లక్ష్యం





## రవిచంద్ర కన్వెన్షన్ సెంటర్లో జరిగే జిల్లా స్థాయి చెకుముకి సంబురాలను విజయవంతం చేయండి

మహబూబాబాద్,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):-

**చొప్పరి శ్రీనివాస్ .... ప్రధాన కార్యదర్శి**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ప్రతి ఏటా చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహిస్తుందని, విద్యార్థులను పాఠశాల, మండల, జిల్లా మరియు రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి అభినందిస్తోందని, అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 8వ, 9వ, 10వ తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామని, పాఠశాల స్థాయి, మండల స్థాయి ముగించుకొని ఈ నెల 28న రవిచంద్ర కన్వెన్షన్ సెంటర్, మహబూబాబాద్ లో జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కోసం పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు.

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవ చూపాలి**

**అధ్యక్షులుసాహితీ శ్రీనివాస్**

చెకుముకి సైన్సు సంబురాలుహొభవిష్యత్తు పౌరులను తీర్చిదిద్దే ఓ సముచిత ప్రయత్నమని, విద్యార్థులను భాగస్వామ్యం చేయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని,హొజిల్లా స్థాయి పోటీలను జయప్రదం చేసి, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో మన జిల్లా నుంచి సత్తా చాటాలని కోరారు. రాష్ట్రస్థాయి పోటీలలో సైన్స్ ప్రయోగాలు,హొసైన్స్ జాతర, మీటి ది సైంటిస్ట్, వైజ్ఞానిక పుస్తక ప్రదర్శనలు ఉంటాయని,హొవిద్యార్థుల్లో విద్య, విజ్ఞానం, వికాసం కోసం ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి సంబురాలు



మొదటి స్థానంలో నిలిచిన వారని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం

75 పాఠశాలలు, 245 మంది విద్యార్థులు, 4 విభాగాలలో పోటీలు

ప్రభుత్వ తెలుగు మాధ్యమం,ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం,ప్రైవేటు ఆంగ్ల మాధ్యమంరెసిడెన్షియల్ ఆంగ్ల మాధ్యమం చెకుముకి సైన్స్ సంబరాలు 2 దశలు ముగించుకుని, జిల్లా స్థాయి పరీక్షలకు సిద్ధం అయిందని, 8, 9, 10 తరగతులకు సంబంధించిన సామాన్య శాస్త్రము, గణితము, సాంఘిక శాస్త్రము, సమకాలీన సాంకేతిక అంశాలపై పోటీలు తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో ఉంటాయని, వ్రాత పరీక్షతో పాటు, క్విజ్ పోటీ కూడా ఉంటుందని, విజేతలుగా నిలిచిన జట్లను రాష్ట్రస్థాయికి పంపిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు - డాక్టర్లు, ప్రొఫెసర్లు, అధికారులు, శాస్త్రవేత్తలు, జెవివి బాధ్యులు పాల్గొంటారు.

# షీ టీమ్స్,భరోసా,ఏహెచ్టియు పై విద్యార్థులకు అవగాహన సదస్సు






## షీ టీం ఎస్ఐ సునంద

మహబూబాబాద్,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ మోడల్ స్కూల్ మహబూబాబాద్ నందు షీ టీమ్స్, భరోసా మరియు ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ శ్రీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో షీ టీం ఎస్ఐ సునంద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు షీ టీం దాని యొక్క విధుల, పోక్సో చట్టాల, ట్రావెల్ షేప్ యాప్, బాలల రక్షణ చట్టాల (జువైనల్ యాక్ట్)అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ షీ టీం ను సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మరియు ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని, ప్రత్యేకంగా మహబూబాబాద్ ప్రధాన కూడలిలలో, చౌరస్తాలలో, మరియు మండల కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందన్నారు. బాధితులు షీ టీం నెంబర్ 8712656935 కానీ 100 కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు. సమాజంలో మహిళలు మరియు బాలికలుహొతెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని, ఇలాంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలే తప్ప అదేర్యపడవద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలను షీ టీం కి అందించి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులు అందరూ ప్రయాణ సమయాలలో వారికి రక్షణగా ట్రావెల్స్ సేఫ్ యాప్ ని ఉపయోగించి, సురక్షితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఇట్టి యాప్ గురించి వారి తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు కూడా చెప్పి ఉపయోగించుకునేలా చేయాలని సూచించినారు. భరోసా గురించి భరోసా కోఆర్డినేటర్ జోష్ణ గారు భరోసా సేవలు గురించి మరియు ఫోక్సభ చట్టాల గురించి వివరించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ గురించి సుప్రజ వివరించారుఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి.ఉపేందర్ రావు, అధ్యాపక బృందం,షీ టీం సిబ్బంది అరుణ, రమేష్,భరోసా స్టాప్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ద్వారానే దళితుల విముక్తి

## -డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



హసన్‌పర్తి, నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య )ప్రపంచ దేశాలలో కెళ్ళ మన భారత దేశంలో కులవ్యవస్థ తాండవిస్తూ భూసలుకోడుతుందని, భారత రాజ్యాంగం అమలు ద్వారానే దళితుల విముక్తి జరుగుతుందని, మనువాధుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (%ణదీఖీ%) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు.మంగళవారం హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామంలోని ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవం అమలైన సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అణగారిన వర్గాలను బానిసత్వం, దోపిడీ, పీడన, అవిద్య నుండి భారత రాజ్యాంగం విముక్తి కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపోందించుకుని కుల రహిత సమాజం కోసం ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సందెల రవిందర్, శ్రీపతి సారయ్య, బాషా నాయక్, బ్రహ్మం, చుంచు వెంకటస్వామి, అలువాల మల్లయ్య, శ్రీపతి చేరాలు, ఇసంపల్లి కిరణ్, యాదగిరి, చుంచు రాజు, నందు, సంతూ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది గడిచినా అందని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లు

## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు




దంతాలపల్లి నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇండ్లు,ఆసరా పెన్షన్లు మంజూరి చేయకపోవడం శోచనీయమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ దంతాలపల్లి మండల సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డ్స్, ఆసరా పెన్షన్లు సంవత్సరాల తరబడి ఇవ్వకుండా తాత్పర్యం చేయడం తో అనేకమంది పేదలు ఇబ్బందులు పడ్డారని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతుందే తప్ప ఆచరణలో తెల్ల రేషన్ కార్డ్స్ ఆసరా పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరమని ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ సభల ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతాంగానికి రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీని పరిపూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## చలి తీవ్రతకు వెచ్చని దుస్తులు ధరించాలి

### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్





మహబూబాబాద్,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక హనుమంతుని గడ్డ, గోగుల మల్లయ్య కాలనీలను మంగళవారం సందర్శించి ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చలి తీవ్రత పెరిగినందున చంటి పిల్లలకు, పెద్ద వయసు వారికి వెచ్చని దుస్తులు షట్టర్లు చలి కోట్లు వేయాలని సూచించారు. నిమోనియా సంబంధించిన వారికి గది వెచ్చగా ఉండేలా చూడాలని కోరినారు వారికి కూడా వెచ్చటి దుస్తులు ధరించేలా చూడాలని చలి ఎక్కువగా ఉన్నందున ఉదయం, రాత్రి వేళలందు ఎక్కువగా బయటకు వెళ్లకుండా చూడాలని తెలిపారు. గోగుల మల్లయ్య బజార్ నందు డ్రై డే ను పరిశీలించి దోమల లార్వాలను గుర్తించి బ్లీచింగ్ వేయించడం జరిగినది అలాగే అంగన్వాడి సెంటర్ నందు పిల్లలను పరీక్షించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని తెలపడం జరిగినది అలాగే మున్సిపల్ సిబ్బందితో స్ప్రే చేయించాలని వార్డ్ కౌన్సిలర్ గోగుల అనురాధని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోగుల అనురాధ, ఎం.ఎల్ హెచ్పి దీపిక, ఏ ఎన్ ఎం అరుణ, ఆశాలు కళ్యాణి, కోమల, రమ్య, అంగన్వాడి టీచర్ అంజలి, ఆయా యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



మరిపెడ,నవంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం వీరారం పాఠశాలలోని ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీమతి లక్ష్మీ నిర్మల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అలంకరించారు.ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ పీఠిక అందరు సామూహికం పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.మధు, ఎం.రవి,పి.జానకి,వి. వెంకట్,పి.అనిల్, యు.వెంకన్న,ఏ.మధు బాబు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సంకా సిద్ధాంత్ దాతృత్వం అభినందనీయం





### జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి



మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): సంకా సిద్ధాంత్ దాతృత్వం అభినందనీయం అని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆంద్రు రవీందర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ మండలంలోని మాధవా పురం ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా దాత పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ తనయుడు సంకా సిద్ధాంత్ విద్యార్థులకు అల్పాహారం కొరకు నాలుగు నెలలకు సరిపోను రూ.15 వేల చెక్కును డీఈఓ కు అందజేశారు.దీంతో పాటు సిద్ధాంత్ ప్రతి విద్యార్థికి ఆల్ ఇన్ వన్ పుస్తక పంపిణీ, జామెట్రీ బాక్స్, పరీక్ష కిట్లను పంపిణీ చేశారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..దాతృత్వం అనేది మానవునికి ఒక గొప్ప గుణం,అది దేవుడిచ్చిన వరం అని , విశాల హృదయం ఉన్న సంకా సిద్ధాంత్ లాంటి వారికి మాత్రమే సాధ్యమ వుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు దాత సంకా సిద్ధాంత్ ను అభినందించి రూ.15వేల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకా బద్రి నారాయణ కు అందించారు.స్టడీ మెటీరియల్ పంపిణీ అనంతరం డిఈఓ మాట్లాడుతూ..విద్యార్థులు రాబోయే మూడు నెలలు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ స్పెషల్ క్లాస్ లను సద్వినియోగం చేసుకొని, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థు లందరూ 9.8 పైగా జీపీఎ సాధించాలని ఆకాంక్షిం చారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ఇంకా ఎంతో మంది దాతలు ముందుకు రావాలని, అప్పుడే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధిస్తాయని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు,ప్రధానోపా ధ్యాయుల సంఘం అధ్యక్షుడు లచ్చిరాం నాయక్,పాఠశాల ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబురెడ్డి,కాపరబోయిన సుజాత, సౌభాగ్య, హైమావతి, వీరన్న, మమత, గ్రామ పెద్దలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు వీరలక్ష్మి , కామాక్షి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నడి కూడ గొల్లపల్లిలో పౌల్ట్రీ ఫామ్ నిర్మాణ పనులకు భూమి పూజ



### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రేవూరి..

పరకాల రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా నడి కూడ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి లో ఈజీఎస్ నిధులు మూడు లక్షల వ్యయంతో పౌల్ట్రీ ఫామ్ నూతన నిర్మాణానికి సంబంధిత అధికారులు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే రేవూరికి ఎంపీడీవో శ్రీనివాస్ .మరియు ఏపీవో విద్యావతి. పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికుడ కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు మరియు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల పరిషత్ అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇనుగుర్తి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్





ఇనుగుర్తి, నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో మరియు లాలు తండాలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.లాలు తండాలో ఐదు లక్షల రూపాయల నిధులతో ఒక సీసీ రోడ్డును,మరో ఐదు లక్షల రూపాయల నిధులతో ఇనుగుర్తి మండల కేంద్రంలో మరొక సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవాలు జరుపుకోవాలని అన్నారు.మహబూబాబాద్ జిల్లాలోని ప్రతి గ్రామ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క 95 లక్షల నిధులను విడుదల చేశారని అన్నారు.అందులో భాగంగానే మంగళవారం నుండి జిల్లాలోని ప్రతి గ్రామలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేపడుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని అదేవిధంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ను కూడా చెల్లిస్తుందని అన్నారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని అమ్మి ప్రభుత్వ గిట్టుబాటు ధరలను పొందాలని,దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.అనంతరం ఇనుగుర్తి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ఇనుగుర్తికి చెందిన కమటం ఐలమ్మ,మాంకాళి సునీత,బాకీ సంపూర్ణ,మామునూరి సరిత,బూర య్యాకమ్మ,కోమటిపల్లికి చెందిన మారేపాక విజయ మరియు చిన్న నాగారానికి చెందిన బైరు వసంత లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,గంజి శ్రీనివాస్ రెడ్డి,తమ్మడపల్లి కుమార్,భూక్య వెంకన్న,భూక్య మీటు నాయక్,మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా పాఠశాలను సందర్శించిన ప్రధానోపాధ్యాయుడు





మహబూబాబాద్,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):- జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలోని యుపిఎస్ మల్యాల పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు మంగళవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగినది ఈ సందర్శనలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే వచ్చే నెల డిసెంబర్ 4 తారీఖున పరీక్షకు విద్యార్థులు సన్నద్ధులు చేయాలని కాంప్లెక్స్ పరిధిలో ఉండబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఎఫ్ఏవన్ పరీక్షల సంబంధించిన మార్కులను ఆన్లైన్లోనే చేయాలని పాఠశాలకు సంబంధించిన ఎఫ్ఆర్ఎస్ ప్రతిరోజు తీసుకోవాలని మధ్యాహ్న భోజనం విషయంలో యుటెన్స్ లను వేడి నీటితో కడిగించాలని. తాజా కూరగాయలను వాటిని ఉప్పు నీటితో కలిగించిన తర్వాతనే వంటను ప్రిపేర్ చేయాలని వంట చేసేవారు తప్పనిసరిగా హెడ్ కాఫ్ ధరించాలని ప్రతి ప్రధానోపాధ్యాయులు టెస్టింగ్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని, భోజనం వడ్డించే ముందు విద్యార్థుల హ్యాండ్ వాష్ చేయించాలని కోరారు. ఈ సందర్శనలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చీనా పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య మనుగడకు వెన్నెముక రాజ్యాంగం

### అచ్చ సుదర్శన్ ప్రధానోపాధ్యాయులు



పరకాల రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్: రాజ్యాంగ మరియు జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో ర్యాలీగా బయలుదేరిన విద్యార్థులు గ్రామ మధ్యంలో మానవహారంగా ఏర్పడి భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, అంబేద్కర్ జోహార్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్. మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు రేపటి పౌరులే నవభారత నిర్మాతలు అని తెలియజేస్తూ భారత రాజ్యాంగ పరిషత్ రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు శ్రమించి దాదాపు 60 పైగా దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ భౌగోళిక ఆర్థిక సామాజిక రాజకీయ సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా మహెూన్నత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్ దేశ ప్రజలకు సమర్పించి తమకు తాము 26 నవంబర్1949న ఆమోదించుకోవడం జరిగింది. మారుతున్న కాలానుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్య%శీ%గ విజయవంతం కావడానికి తగిన సవరణలు కూడా చేసుకోవడం జరిగింది ఇట్టి రాజ్యాంగం మనకు మన దేశానికి దిశా నిర్దేశనం చేస్తుంది రాజ్యాంగబద్ధంగా పరిపాలన న్యాయవ్యవస్థ ధర్మబద్ధంగా కొనసాగుతుంది .పౌరులకు హక్కులను విధులను ప్రసాదిస్తుంది మనమందరం రాజ్యాంగానికి విధేయులమై ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దబడి ఈ దేశానికి సేవలు అందించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, లకావత్ దేవా, కుంచా రాజకుమార్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ స్ఫూర్తితో జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్

### సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి



మొగుళ్ళ పల్లి నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో ఈ నెల 29 న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు 33 జిల్లా కేంద్రాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో దీక్షా దివాస్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణపై కేసీఆర్ చెరగని ముద్రవేశారని, మళ్లీ ఆనాటి ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, నాడు తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని స్మరించుకుంటూ, ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేలా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ, బీజేపీకి బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుతామని హెచ్చరించారు. ఈనెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం



మరిపెడ,నవంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా ఎన్ఎస్ఎస్, పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టీ. జీవన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య,గణతంత్ర గురించి విద్యార్థులకు వివరించి విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ ఎస్ ఇంచార్జ్ డాక్టర్ గట్టిగుండే వెంకయ్య, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ జి. లక్ష్మణ్,డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం,డాక్టర్ సెట్ రామ్,డాక్టర్ జి.వరలక్ష్మి, డాక్టర్ కే.నరసింహారావు,ఎం.వెంకటరమణ, జి.సురేందర్ రెడ్డి,టి. వెంకన్న,రవి,నాన్ టీచింగ్ సిబ్బంది ఎస్.కే యాకూబ్, నరసయ్య,రమాదేవి, ఉప్పలయ్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## త్వరలో ఇనుగుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం




ఇనుగుర్తి, నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలానికి నెమ్మదిగా ఒక్కో కార్యాలయాల ఏర్పాటు కావస్తున్నాయి.తాహశీల్దార్ కార్యాలయం ఏర్పాటుతో ప్రారంభమై నెమ్మ నెమ్మదిగా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం అదేవిధంగా గత కొద్ది నెలల క్రితమే మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఏర్పాటు అయిన విషయం తెలిసిందే.ఇది ఇలా ఉండగా పూర్తిస్థాయి మండల కార్యాలయాల ఏర్పాటు కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న ఇనుగుర్తి మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్తను తెలిపింది.తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ నూతనంగా ఏర్పాటైన మండలాల్లో 32 మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది.దానికి సంబంధించి ఈనెల 21 వ తేదీన నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయాల కోసం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం జీవోను విడుదల చేసింది.14 గ్రామ పంచాయతీలతో కూడిన కొత్త ఇనుగుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు కానుంది.కార్యాలయానికి కావాల్సిన స్థలాన్ని కూడా పరిశీలించినట్టు మరియు 50 లక్షల రాజ్యసభ ఎంపీ నిధులతో కూడిన నూతన భవనం ఏర్పాటు కానుందని పంచాయతీ రాజ్ ఏఈ మానస రెడ్డి తెలిపారు.

## కస్తూర్బా మోడల్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



మొగుళ్లపల్లి నవంబర్26 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్ల పల్లి మండలంలోని కొరికిశాల గ్రామంలోని కస్తూర్బా పాఠశాలతో పాటు, తెలంగాణ మోడల్ స్కూల్ కాలేజ్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో 68 మంది పిల్లలకు,తెలంగాణ మోడల్ స్కూల్ లో 42 మందికి పిల్లలకి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో ఇద్దరూ జ్వర పీడితులను గుర్తించి రక్తన నమూనాలు తీసి ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు కూడా వైరల్ ఫీవర్స్ ఉన్నాయని బాగానే ఉన్నారన్నారు.పిల్లలకి పర్సనల్ హైజిన్ గూర్చి తెలిపారు. అదేవిధంగా భోజనశాలను, త్రాగు నీటిని, పాఠశాలలోని చుట్టూ ఆవరణాన్ని పరిశీలించి వారికి తగిన సూచనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ రాకేష్ ,మరియు సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, ఆశా కార్యకర్తలు పాఠశాల సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

# ఐఎన్ టియూసి 327 జెండాతోనే కార్మికుల శ్రేయస్సు

### - తొర్రుర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు భోజాలు,సికిందర్



మరిపెడ,నవంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య):విద్యుత్ కార్మికుల శ్రేయస్సు ఐఎన్ టియూసి 327 జెండా తోనే సాధ్యమని తొర్రుర్ డివిజన్ అధ్యక్షులు బోజాలు,కార్యదర్శులు సికిందర్లు అన్నారు.మరిపెడలో సబ్ డివిజన్ సమావేశంలో వారు మాట్లాడారు.మరిపెడ సబ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్నటువంటి విద్యుత్ ఉద్యోగులను బెదిరించి మాయ మాటలతో మభ్యపెట్టి టి ఆర్ వి కె ఎస్ నాయకులు కావాలని ఐఎన్ టి యూసి 327 యూనియన్ కు సంబంధించిన కొందరు ఉద్యోగులను మాయమాటలతో కండువాలు కప్పడం జరిగిందన్నారు.మంగళవారం గద్దం సుధాకర్,భాస్కర్ నాయక్,చరణ్ తేజ్ తిరిగి సొంత గూటికి ఐఎన్టీయూసీ 327లో చేరారు.వీరిని 327 తొర్రుర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శుల భోజాలు,ధరావత్ సికిందర్ లు వారిని యూనియన్ కండువా కప్పడంతో సొంతగూటికి చేరారు.ఈ సమావేశంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్,పి నాగరాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కే పాషా,జిల్లా నాయకులు నర్సయ్య,సబ్ డివిజన్ సభ్యులు మెహరాజ్ పాషా,ఏఎల్ఎంలు అనిల్, సులేమాన్,అశోక్,వీరన్న అనిల్,పి. సైదులు,జి.శ్రీను సత్తార్,బిచ్చ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





కేసముద్రం,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పెనుగొండ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే మురళి నాయక్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. పెనుగొండ గ్రామంలోని పురాతనమైన గ్రామపంచాయతీ భవనంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో పెనుగొండ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పెనుగొండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది,కాంగ్రెస్ పార్టీది అని ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యే మురళి నాయక్ కేసముద్రం విలేజ్ లో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్ వాడీ నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాలలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎంపీడీవో క్రాంతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, వేముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అయూబ్ ఖాన్, సంకేపల్లి నారాయణ రెడ్డి, చింతకుంట్ల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, కాలే కట్టయ్య, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే మురళీ నాయక్



కేసముద్రం,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి అన్నారు.కేసముద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని రైతులందరూ కలిసి ఒక రైతు ఉత్పత్తిదారుల సంస్థగా ఏర్పడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని,రైతులందరి సహకారంతోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించామని, రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే తెలిపారు.అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం రైతు ఉత్పత్తి దారుల సంస్థ చైర్మన్ సొల్లేటి జైపాల్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్ రెడ్డి ,బండి వెంకన్న, జూకంటి కుమారస్వామి, శాగంటి శ్రీనివాస్,మండల పార్టీ నాయకులు,డైరెక్టర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సమితి నడికుడ మండల కన్వీనర్‌గా లింగాల తిరుపతి



పరకాల రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్ బాబు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉద్యమకారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్యమకారుల సమితి నడి కూడ మండల కన్వీనర్ గా లింగాల తిరుపతిని నియమిస్తూ నియామక పత్రాన్ని మేడిపల్లి శోభన్ బాబు అందజేయడం జరిగింది. నా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని నాకు నన్ను నమ్మి నాకు పదవి బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నడికుడ మండల కన్వీనర్ లింగాల తిరుపతి తెలియజేశారు.

## అంబేద్కర్ సెంటర్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



వరంగల్ ప్రతినిధి నవంబర్26 మేజర్ న్యూస్(సూర్య)భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్ మండలం అంబేద్కర్ సెంటర్ (నాయుడు పంపు)లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐక్యవేదిక కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర విజయ్ అద్వర్యంలో పలువురి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిందని అన్నారు. అనంతరం నాయుడుపంపు సెంటర్ పేరు ను అధికారికంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంటర్ గా నామకరణం చేయాలని కోరారు.అలాగే సెంటర్ లో వరంగల్ లోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టాపన చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఈదురు అరుణ విక్టర్,జలగం అనిత రంజిత్,కలకోట్ల కుమార స్వామీ,గద్దల కుమారస్వామి, చింత ప్రకాష్,నక్క కొంరయ్య,గంట సత్యనారాయణ,మన్నె బాబు రావు,బన్న ప్రభాకర్,ఇనుగాల జోగిరెడ్డి,ఎర్ర సాంబయ్య ప్రజా ప్రతినిధులు మండల గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### -చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



పర్వతగిరి,26నవంబర్(మేజర్న్యూస్ సూర్య):పర్వతగిరి మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి,షాదిముభారక్ 39 మంది లబ్దిదారులకు సుమారు 39 లక్షల 4వేల 524 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 20 లక్షల 20 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం మొదటిసారి ఎమ్మార్వో కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మార్వో,కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే ను గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దని,మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 80961017107 నెంబర్ కి ఫోన్ చేసి నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# దామెర గ్రామ పంచాయితీ భవనానికి భూమి పూజ



దామెర:సూర్య(మేజర్ న్యూస్)గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి 20 లక్షల రూపాయలతో ఈజీఎస్ నిధుల క్రింద మంజూరైన దామెర గ్రామపంచాయతీ భవనశంకుస్థాపన అనంతరం పై వ్యాఖ్యలు చేశారు.ఇందిరా మహిళా శక్తి,ఉపాధి భరోసా క్రింద మహిళలకు పశువుల కొట్టాలు, పచ్చిరొట్ట ఎరువుల కోసం అజోలాపిట్, వర్మి కంపోస్ట్ పిట్, కోళ్ళఫారంపనులు చేపట్టామన్నారు.వ్యవసాయ పొలాలకు బాటలువేయడం, మొరంపోయుట, కల్వర్టుల నిర్మాణం మరియు వన మహోత్సవంలో భాగంగా నర్సరీల పెంపకం,ఫలవనాల పెంపకంచేపట్టనున్నామని తెలిపారు.నీటి సంరక్షణ కింద భూగర్భ జలాలను పెంపొందించే పనులు, చెక్ డ్యామ్ లు, చిన్న నీటి ఊతకుంటలు వ్యవసాయ బావుల త్రవ్వకం,బోర్ వెల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు.

గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో పాఠశాలలో మరుగుదొడ్లు,గ్రామ పంచాయతీ భవనాలు, సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, మరియు అంగన్వాడీ భవనాల నిర్మాణం పనులు చేపట్టామన్నారు.మండల కేంద్రంలో మండల సమైక్య భవన నిర్మాణ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.మండల రైతు వేదికను పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితర మండల అధికారులు, కాంగ్రెస్ దామెర మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.

## దేశ ప్రజలకు దిక్సూచి భారత రాజ్యాంగం”





### ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్డీవో నారాయణ .ఎంపీడీవో ఆంజనేయులు

పరకాల రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లలో ఎన్ ఎస్ఎస్ మరియు రాజీనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి నారాయణ ఎంపీడీవో ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూఅన్ని దేశాల రాజ్యాంగం కంటే భారత రాజ్యాంగం విశిష్టమైనదని దేశ ప్రజలకు భారత రాజ్యాంగం దిక్సూచి లాంటిదని అన్నారు. పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, రాజ్యాంగ ఆశయాలను ప్రజలు కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ధృఢ,అధృఢ లక్షణాలను కలిగి ఉన్నదని, కొన్ని అంశాలను సవరించడానికి వీలులేదని, కొన్ని అంశాలను సవరించడం సులభము అన్నారు. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1972లో లౌకిక ప్రజాస్వామ్య అనే పదాలను రాజ్యాంగంలో చేర్చారని వీటిపై చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని తప్పక చదవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్ మోరె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనిబీ రాజ్యాంగ ముసాయిదాను తీర్చిదిద్దటంలో ప్రధాన సంపాదకుడి బాధ్యత నెరవేర్చారని ప్రభుత్వం ప్రజలు రాజ్యాంగ ప్రకారమే నడుచుకుంటారని, కావున భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన 1950 జనవరి 26న అమలు కావడానికి 1930 జనవరి 26న చేసిన పూర్ణ స్వరాజ్ తీర్మానమే అని రాచనీతిశాస్త్ర అధ్యాపకులు ఆడెపు రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల పంచాయతీ అధికారి భాస్కర్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అండ్ మల్లయ్య, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ విజయపాల్ రెడ్డి అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.

కొత్తగూడ నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య ) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోభారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఒక చట్టమని భారత ప్రజలందరికీ రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులను అందించిందని దాంతో పాటు ప్రతి ఒక్కరు విధులను కూడా నిర్వర్తించాలని హక్కులను అనుభవిస్తూ బాధ్యతతో కూడిన చదువులను పూర్తిచేయాలని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి వెళ్లాలని కళాశాల హాజరు శాతాన్ని పెంచుకొని ఇంటర్ పూర్తి చేయాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కీర్తి సత్యనారాయణ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర బృందం కళాశాల విద్యార్థులుపాల్గొన్నారు.



## యూ డైస్ లో విద్యార్థుల డేటా పూర్తి చేయాలి

### కొత్తగూడ & గంగారం ఉమ్మడి మండలాల ఎంఈవోలు గుమ్మడి లక్ష్మీనారాయణ ఆరోజు రమాదేవి



కొత్తగూడ నవంబర్ 26 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలంలోని సి ఆర్పీలతో ఇరు మండలాల ఎం ఈ వో లు సమీక్షా సమావేశం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో 2వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క వివరాలను త్వరగా చైల్డ్ ఇన్ఫో సైట్ లో పొందు పరచాలని సీ ఆర్పీలకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీ దారులు పరిశుభ్రతను పాటిస్తూ, రుచికరమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి తగిన కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎం ఈ వోగుమ్మ డిలక్ష్మీనారాయణ, గంగారం ఎం ఈ వో ఆరోజు రమాదేవి, ఎం ఐ ఎస్ సాగర్, ఐ ఈ ఆర్పీ జమున, శ్రీనివాస్, సి ఆర్పీలు ఉపేందర్, అశోక్, వెంకన్న, మోహన్, గిరిబాబు, రవీందర్ పాల్గొన్నారు.

## ధర్మసాగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం



ధర్మసాగర్ నవంబర్ 26 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలర పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని సోషల్ సైన్సెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రాజ్యాంగం పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగం చారిత్రాత్మక పవిత్రమైన మన భారతదేశ పౌరులందరికీ న్యాయం సమానత్వం ,స్వేచ్ఛ నిర్దేశించే మన భాగస్వామ్య దేశానికి పునాదిగా ఉందన్నారు. విద్యార్థులు రాజ్యాంగ ప్రాముఖ్యతను జీవితంలో మంచి సమాజ నిర్మాణంలోభాగస్వాములు కావాలని కోరారు. రాజ్యాంగం పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం తోబాటు రాజ్యాంగం మనకు ఇచ్చే ఫలాలను అందుకుని మెరుగైన జీవన కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత సురేష్, పద్మజాకిరణ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# యథావిధిగా బస్సు నడపాలి

- తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- డిపో మేనేజర్ కు విజ్ఞప్తి లేఖ
- కార్యదర్శి గుండ గాని మధుసూదన్
- గ్రామాల నుంచి జిల్లాకు రాకపోకలు



మరిపెడ,నవంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య):యథావిధి గుండెపుడి మీదుగా బస్సు నడపాలని,విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా డిపో మేనేజర్ శివప్రసాద్ కు విజ్ఞప్తి లేఖ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గుండెపుడి మరిపెడ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఉన్నందున బురాన్పురం గ్రామం నుండి గుండెపూడి ప్రాథమిక ఉన్నత పాఠశాల హై స్కూల్ కు సుమారు 55 మంది విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు రావడం జరుగుతుందన్నారు.బస్సు లేకపోవడం వల్ల తీవ్రమైన అవస్థలు పడుతున్నారని రోడ్డు సౌకర్యం ఉన్నా కూడా బస్సు రావడం లేదని అన్నారు.అలాగే గ్రామం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని తక్షణమే బస్సు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలను ఆదుకోవాలని అన్నారు. లేనియెడల బస్సు పునరుద్ధరణ జరగనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి బస్సు వచ్చేవరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బాణాల రాజన్న,లక్ష్మయ్య,కందాల రమేష్,బోడపట్ల రాజశేఖర్,

## శాంతి భద్రతల పరిరక్షణ కై అవగాహన



కేసముద్రం,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అధ్యక్షతన,మహబూ బాబాద్ రూరల్ సీఐ సర్వయ్య,కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో పని చేసే హమాలీ,కూలీ, దడువాయులకు శాంతి భద్రతల పరిరక్షణకై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ...మార్కెట్ లో పనిచేసే ప్రతి కార్మికుడు శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు.మార్కెట్ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ డైరెక్టర్లు ఓలం రమేష్, గుగులోత్ వీరన్న, చింతకుంట్ల యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె. అమరలింగేశ్వర రావు, మార్కెట్ గ్రేడ్ 3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్,మార్కెట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

### ఎం ఈ వో లు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆరోజు రమాదేవి



కొత్తగూడ నవంబర్ 26 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల విద్యా వనరుల కేంద్రంలో 75వ భారత రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా మంగళవారం రోజున ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం ఎం ఈ వో లు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆరోజురమాదేవి పాల్గొన్నారు. అనంతరం,వారుమాట్లాడుతూపాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు రాజ్యాంగం పట్ల కనీస అవగాహన ఉన్నపుడే.. పౌరుల హక్కులు, చట్టాలపై గౌరవం పెరిగి మంచి సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనప్రేమి పులుసం సాంబయ్య, యాప బ్రహ్మయ్య, మల్లెల సాంబయ్య, మల్కం వీరస్వామి,సువర్ణపాక కృష్ణ, పూనెం రామచందర్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ జాబితా పై సమీక్ష సమావేశం




### రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ నారాయణ

పరకాల రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్:వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నియోజకవర్గ జాబితా కు సంబందించిన పరకాల,శాయంపేట,ఆత్మకూరు, దామెర,నడికూడ మండలాల ఎంఈఓ లతో మంగళవారం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 నవంబర్ రోజున ఫామ్ 19 ద్వారా స్వీకరించిన దరఖాస్తులలో సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించని కారణం చేత దరఖాస్తులు తిరస్కరించబడినవని మళ్లీ దరఖాస్తు నమోదు చేసుకునేందుకు సంబంధిత నివాసపత్రాలను,తాము గత ఆరు సంవత్సరాలనుండి లేదా మూడు సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా పనిచేసినట్టు ఉన్న ఉపాధ్యాయుల అర్హత పత్రాలను విద్యా సంస్థ అధికారి నుండి ఒక పత్రం పత్రాలను జతచేసి 9డిసెంబర్ లోగ స్థానిక ఆర్డీఓ,ఎమ్మార్వో,ఎంఈఓ,ఎంపిడిఓ కార్యాలయాల్లో సమర్పించాలని తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలలో 75 వ రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు



శాయంపేట, నవంబర్ 26, ( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరశాస్త్ర అధ్యాపకురాలు దుపాకీ కల్పన భారత రాజ్యాంగం గొప్పతనాన్ని, రాజ్యాంగ మూలాలను, ఆశయాలను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కందకట్ల కోటేష్ ఆధ్వర్యంలో అధ్యాపకురాలు డి కల్పనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై సర్వే నిర్వహించిన కేంద్ర అధికారుల బృందం



ధర్మసాగర్ నవంబర్ 26 (మేజర్ న్యూస్)బీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలయ్యే నిధులతో క్షేత్రస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్న విషయాలపై కేంద్ర అధికార బృందం ధర్మసాగర్ లో అడిగి తెలుసుకున్నారు . ధర్మసాగర్ మండలం లోని అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ధర్మసాగర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సంపద వనాలను, మహిళా సమాఖ్య సభ్యులను కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు ఎలా ఉపయోగించుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ద్వారా 19 మందికి ట్యూబర్ కొలాసిస్ ( టిబి) వ్యాధి బారిని పడిన వారికి డిబిటీ కింద నెలకు 500 చొప్పున అందిస్తున్నట్లు స్థానిక వైద్యాధికారి జి గోపీనాథ్ తెలిపారు. ఆస్పత్రి ఓపి భాగాన్ని, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంపై వైద్యాధికారికి కితాబులు ఇచ్చారు. నేలవారీ టార్గెట్లపై అడిగి తెలుసుకున్నారు. ధర్మసాగర్ లోని అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి బాలామృతం, కోడిగుడ్లు, పాలు, భోజన పదార్థాలు సరైన పద్ధతిలో అందిస్తున్నారా లేదా అని అంగన్వాడి కి వచ్చిన మహిళలను అడిగి తెలుసుకున్నారు. ధర్మసాగర్ మహిళా సమాఖ్య సభ్యులను కలిసి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలు ఎలా ఉపయోగించుకుంటారు అన్న విషయంపై ఆరా తీశారు. అనంతరం ముప్పారం గ్రామంలోని కేజీబీవీ పాఠశాల సందర్శించి బాలికల విద్యా సౌకర్యం వారికి ఇస్తున్న వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సమయానుకూలంగా భోజనం సదుపాయాలు ఇస్తున్నారా ఆ భోజనం మెనూ ప్రకారం ఉందా లేదా అన్న విషయాలపై వారు విద్యార్థులతో మమేకమై తెలుసుకున్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మొక్కల పెంపకం చేసిన వాచర్ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అధికారుల బృందం అధికారులు వసంతనాథ్ జైన్, రంజిత్ సింగ్, రమేష్ దేస్వాల్, సీమ అగర్వాల్ ,అనామిక గుప్తా ,సంపత్ కుమార్ ఝ, సుధీర్ యాదవుల వెంట స్థానిక అధికారులు ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీ ఓ అఫ్జల్ ,ఎపిఎం అనిత, వైద్యాధికారి గోపీనాథ్ ,ఎంఈఓ రామదాన్, కేజీబీవీ ప్రిన్సిపల్ మాధవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు





- త్వరలో మహిళలకు మహాలక్ష్మి పథకం
- ఒకే కుటుంబం ఒకే కార్డు ప్రక్రియ ప్రారంభం
- వచ్చే నెల నుంచి రేషన్ కార్డులు దరఖాస్తు ప్రారంభం
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం
- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

మరిపెడ,నవంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య):గత బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు మోసపోయి గోసపడ్డారని,తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన రెవిన్యూ పరిధి నిర్ణయించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని,గ్రామ పాలనకు అవసరమైన పంచాయతీ భవనాలను నిర్మిస్తామని ఆయన అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామంలో నూతనంగా రూ.20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన సముదాయానికి,నీలుకుర్తి గ్రామంలో ఎన్ఆర్ఎంసీఎన్ఆర్ఇఎస్ నిధులు రూపాయలు 12 లక్షలతో నిర్మిస్తున్న అంగన్వాడి భవన సముదాయానికి ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెలల వారీగా దఫాలుగా వారి బిల్లులను చెల్లించే కార్యక్రమం చేస్తుందన్నారు.గ్రామాల పాలనలో అత్యంత కీలకమైన గ్రామపంచాయతీ భవనాలను కూడా నిర్మించకుండా బిఆర్ఎస్ అస్తవ్యస్తంగా పాలన చేసిందన్నారు.గత పాలకుల పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందని,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కృషి చేస్తుందన్నారు.రాష్ట్రం ఆర్థికంగా అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్నామన్నారు.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల కరెంటు,రూపాయలు 500 కి గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తూ మహిళలకు ఆసరాగా నిలుస్తుంది అన్నారు.రానున్న రోజుల్లో మహాలక్ష్మి పథకాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు.వచ్చే రెండు నెలల్లో ఇందిరమ్మ ఇళ్లను కూడా నిరుపేదలకు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.గ్రామసభల్లో లబ్ధిదారులను ప్రజల మధ్యలో ఎంచుకొని వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందన్నారు.పేదలకు రేషన్ కార్డులు కొత్త రేషన్ కార్డులు అందించే కార్యక్రమం కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. డిసెంబర్ చివరికల్లా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయల 20 లక్షల మందికి రుణమాఫీ చేయడం జరిగిందని,టెక్నికల్ సమస్యలు బ్యాంకు ఇబ్బందుల కారణంగా మిగిలిన రుణమాఫీని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.రైతులు ఈలోగా తమ టెక్నికల్ సమస్యలను సరిదిద్దుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పే ప్రభుత్వం కాదని, అందులో భాగంగానే రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్నాళ్లకు రూపాయల 500 బోనస్ ప్రకటించడం జరిగిందన్నారు. బోనస్ ప్రకటించడమే కాకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన సన్నాలకు కేవలం వారం రోజుల్లో పై బోనస్ నగదును రైతుల ఖాతాలో వేసి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనందిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో భారత పాలన కొనసాగుతుందని,నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.

**ఒకే కుటుంబం ఒకే కార్డు..**

సమగ్ర కుటుంబ సర్వే ముగిసిన అనంతరం ఇంటి మహిళల యజమానురాలుగా చేస్తూ ఒకే కుటుంబం ఒకే కార్డును ప్రభుత్వం అందించనుందన్నారు.ఈ కార్డు ద్వారా అన్ని సంక్షేమాలు సంక్షిప్తమయ్యేలా డిజిటల్ కార్డు రూపకల్పన చేస్తున్నామన్నారు.బిపిఎల్ కుటుంబాలకు ఈ కార్డులు అందిన వెంటనే అవ్వ తాతలకు అందరికీ వృద్ధాప్య పెన్షన్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన విధంగా పెంచుతామని భరోసా కల్పించారు.ప్రతి ఏటా 3500 ఇందిరా మహిళను వచ్చే జనవరి నుంచి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అంతేకాకుండా మహిళలను ఆర్థికంగా శక్తివంతంగా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.అందులో భాగంగానే మహిళలకు వడ్డీ లేని డ్వాక్రా రుణాలను అందించడం జరిగిందని, సమైక్య సంఘాల ద్వారా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని,మహిళలని కూడా పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయించి వ్యాపార రంగంలో మహిళా శక్తిని ప్రపంచానికి చాటేలా తెలంగాణ మహిళా బలాన్ని దేశానికి చూపేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళికల రూపొందిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రజలు సంక్షేమానికి అభివృద్ధికి దూరమయ్యారు అన్నారు. తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి కూడా కనీసం 200 ఇల్లు కూడా పేదలకు అందించలేని స్థితిలో పాలను కొనసాగించారు అన్నారు. ప్రజల కోసం అనునిత్యం రాష్ట్ర అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారని ఇప్పటికే నియోజకవర్గంలో 150 కోట్ల మేర పనులు పూర్తి చేశానన్నారు.రానున్న రోజుల్లో మరిపెడ కు మున్సిపల్ కోర్టు,వ్యవసాయ మార్కెట్,డోర్నకల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల ఐటిఐ కళాశాల విద్యాహబుగా డోర్నకల్ ను మారుస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు,కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,మండల నాయకులు పెండ్లి శ్రీనివాసరెడ్డి,వీసారపు శ్రీపాల్ రెడ్డి కొంపెల్లి సురేందర్ రెడ్డి,షేక్ అఫ్జల్,సయ్యద్ అప్సర్,బూర గంగయ్య, గిరిపురం గ్రామపార్టీ అధ్యక్షుడు లింగయ్య, నాయకులు కొండయ్య, నాయకులు భాష్పాంగు సురేష్,కాంగ్రెస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు గాయగానే నరేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట్టి గౌతం, మండల యూత్ నాయకులు శరత్,నీలుకుర్తి నాయకులు వెంకన్న,మైసయ్య,పాత బిక్షం,తోట్టి శ్రీనివాస్, మనోహర్,లక్పతి,మంగు, వీరన్న,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా విద్యార్థులతో స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్




ధర్మసాగర్ నవంబర్ 26 (మేజర్ న్యూస్) మహిళా భద్రతపై స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల యందు విద్యార్థులతో మాట్లాడారు.

మంగళవారం కళాశాల విద్యార్థిని లతో మాట్లాడుతూ మహిళా భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిందిగా ఆయన కోరారు అలాగే సైబర్ క్రైమ్ 100 డైల్ గురించి మత్తు పదార్థాల గురించి కనీసం అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, సిబ్బంది సలీం ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసిన కూలిని సన్మానించిన జిల్లా ఉన్నతాధికారి



ధర్మసాగర్ సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్)రోజువారి కూలీ పని చేసుకుంటున్న ఎన్ఆర్ఈజీఎస్ కూలీని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి మీనా శ్రీనివాస్ సన్మానించారు. ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం ప్రజా పరిపాల విజయోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వందరోజుల పని కింద ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను పరిశీలించి రోజువారి వేతనంతో పనిచేసే కూలీలను ఆయన సన్మానించారు గ్రామపంచాయతీ ఉత్తమ సపాయిని సైతం సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మొక్కల పెంపకం చేసిన వాచర్ తదితరులను ఆయన సన్మానించారు స్థానిక ఎంపీడీవో అనిల్ కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ అధికారి సంపత్ ,పంచాయతీ కార్యదర్శి రూప, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

### డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్



నర్సింహులపేట నవంబర్ 26 సూర్యా మేజర్ న్యూస్. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్. మంగళవారం మండలంలోని వంతడపల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి 20 లక్షల రూపాయలను కొత్త గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి ఖర్చు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.కే వెంకన్న, ఎలిషాల యాకన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు



నెల్లికుదురునవంబర్ 26 మేజర్ న్యూస్(సూర్య) పదవ తరగతి చదివే విద్యార్థులకు100% ఉత్తీర్ణత సాధించే విధంగాస్టడీ మెటీరియల్స్ ఉపయోగపడతాయని తూటి సోదరులు అన్నారు.మంగళవారం మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామజడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలపూర్వ విద్యార్థులు తూటి ముఖేష్ రెడ్డి,తూటి మహేశ్ రెడ్డిఆర్థిక సహకారంతోపదవ తరగతిచదివే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరంతూటి సోదరులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులనువిద్య పరంగా సహకారం అందించడానికితమ వంతు సహకారం అందించామని అన్నారు.ప్రతి విద్యార్థి మెటీరియల్ ని ఉపయోగించుకొని అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలని అన్నారు.విద్యార్థులకుఉపయోగకర మైన స్టడీ మెటీరియల్అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాస వన భోజన మహోత్సవం

## పద్మశాలి లు అంతా సంఘటితమై రాజ్యాధికారం సాధించుకోవాలి



ధర్మసాగర్ నవంబర్ 26 (మేజర్ న్యూస్) పద్మశాలి కులస్తులంతా ఐకమత్యంతో సంఘటితమై రాజ్యాధికారం సాధించుకునే దిశలో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ కోరారు. ధర్మసాగర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో పాల్గొని ఆయన కుల బంధువుల ఉద్దేశించి మాట్లాడారు. పద్మశాలి కులం ఉంటే కూడబెట్టుకునే వారం కాదన్న నానుడి ఉందని దానికి భిన్నంగా మనమంతా ఖర్చు పెట్టే వాళ్ళమని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఖర్చు అంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులు నిలబడే చోట వ్యక్తిగతంగా నేను నామినేషన్ ఖర్చుతో పాటు గెలుపు కోసం కూడా ఆర్థికములను సమకూర్చుతానని అన్నారు. మన పద్మశాలి సంఘం అభ్యర్థులను మనము గెలిపించుకొని తీరాలని ఆయన కోరారు. సంఘం అంటే ఒక్కరిద్దరూ కాదని ఒక సమూహంగా ఉంటేనే సంఘానికి విలువ ఉంటుందని బహు నాయకత్వం కాకుండా ఏక నాయకత్వంలో పనిచేస్తే విజయాలకు చేరువగా ఉంటామని ఆయన హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా మన సంఘ సభ్యులు అన్ని రంగాల్లో ముందున్నారని అయితే రానున్న స్థానిక సంస్థల్లో మన అభ్యర్థులను గెలిపించుకొని రాబోయే రోజుల్లో రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నారు. బిసి గణనపై ప్రభుత్వాలు ఎలా ఉన్నా మనకు వచ్చే హక్కులు మనం సాధించుకునేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక వ్యక్తిగా మిగిలిపోరాదని ఒక వ్యక్తి తన శక్తిని అంతా వడ్డీ తనలాంటి వ్యక్తులను (ఒక నాయకుడు మరి కొంతమంది నాయకులను) తయారు చేసుకునే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు, స్టేషన్ ఘనాపూర్, ధర్మసాగర్ తదితర మండలాల నుండి దాదాపు 500 మంది కుల బాంధవులు ఈ కార్తీకమాస వనభోజనంలో పాల్గొనటం వారితో నేను పాల్పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లయ్య, దుస్స శివశంకర్, గంజి శ్రీనివాస్, గుర్రపు రామేశ్వరరావు ,గుర్రపు ప్రసాద్, అంకం రాజకుమారి, ఇనుగాల రాజు, వేముల సతీష్, పూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పిఎసిఎస్ భవనాన్ని,వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్

నర్సింహులపేట నవంబర్ 26 సూర్య మేజర్ న్యూస్.నూతన పిఎసిఎస్ భవనాన్ని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రుని నాయక్. మంగళవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో ఏ విధంగా సన్న రకం ఒక కింటా కి భువనస్తు కలిపి 2820 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అలాగే దొడ్డు రకం కింటాకి 2300 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ప్రజల పట్ల రైతుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తినలేని ప్రేమ ఉందని మాయమాటలు చెప్పి ప్రతిపక్ష పార్టీ నాయకులను నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలోతాసిల్దార్ నాగరాజు, డిసిసిబి చైర్మన్ వరంగల్ మార్నిని రవీందర్రావు, డీసీబీ నెంబర్ చాపల యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దశ్రు నాయక్, కాంగ్రెస్



పార్టీ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యంత విలువైనది భారత రాజ్యాంగం

### టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్



తొర్రూరు నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) ప్రపంచంలో భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ అధ్యక్షులు చింతల సురేష్ అన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక కేజీబీవీలో రాజ్యాంగ దినోత్సవం అవగాహన సమావేశం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి క్లబ్ సభ్యులు రాజ్యాంగం పట్ల పిల్లలందరికీ కూడా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పిల్లలచేత ప్రతిజ్ఞ చేయించారు సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యత రాజ్యాంగం మన భారతదేశ రాజ్యాంగం అని కొనియాడారు.

అదేవిధంగా స్త్రీలు హింసకు వివక్షకు గురవుతున్న సందర్భంలో హింసకు తావులేని స్వేచ్ఛాయిత సమాజాన్ని నిర్మించడంలో బాలికలు రాబోయే కాలంలో కీలకపాత్ర వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్,కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ రాయిపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్ బాతుక బుచ్చిరామయ్య కొలుపుల శ్రీనివాస్ మరియు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయ రాలు మనెమ్మ, సబిత, నాగలక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో బీసీ జెండా ఎగురవేస్తాం

### -బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



హనుమకొండ, నవంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య,గ్రామ గ్రామాన సంస్థాగత నిర్మాణం చేసి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగురవేస్తామని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కుడికాల భాస్కర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభాలో 52 శాతానికి పైగ ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు, బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలకమరి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్, నాయకులు సంగెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.